epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

సోమవారం | 29-06- 2026 | సంపుటి: 17, సంచిక: 86, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



## ఉద్యమకారులందరికీ న్యాయం

### బీఆర్ఎస్ ఉద్యమకారులను మోసం చేసింది

### ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కవాడిగూడ, జూన్ 28 (ప్రజాకలం) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన తొలిదశ , మలిదశ ఉద్యమకారులతోపాటు ఉద్యమంలో పాల్గొన్న చివరి ఉద్యమకారుని వరకు న్యాయం చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని

తరువాయి 2వ పేజీలో...



## దేశ ప్రజల ఐక్యతే భారత్ బలం

### 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్రమోదీ

న్యూఢిల్లీ, జూన్ 28 : పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా తాను చేసిన విజ్ఞప్తిని మన్నించి.. దేశ ప్రయోజనాల కోసం బంగారం కొనుగోళ్లు తగ్గించుకున్న ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్‌లో భాగంగా ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. వివాహాలు వంటి వేడుకల్లో కూడా బంగారం

తరువాయి 2వ పేజీలో...



## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ప్రగతి

### బీజేపీ గెలుపునకు కృషిచేయాలి

**స్వరాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు**

**పార్టీ బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు పిలుపు**

హైదరాబాద్, జూన్ 28 (ప్రజాకలం) : స్వరాష్ట్రం వచ్చి 12 ఏళ్లు దాటినప్పటికీ ప్రజలు ఆస్వాదించిన మార్పు రాలేదని, బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆకాంక్షించారు.
డబుల్ ఇంజిన్ సర్కారుతోనే ప్రగతి కొత్తపుంతలు తొక్కుతుందని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

## మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

### ఎవరు అడ్డం వచ్చినా పండబెట్టి తొక్కుకుంటూ ముందుకెళ్తాం

- **ఎస్ఎల్బీసీని పూర్తిచేసి నీళ్లిస్తాం**
- **అభివృద్ధిపైన అసెంబ్లీలో చర్చకు సిద్ధం**
- **ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
- **నల్లగొండలో హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన..**
- **కనగల్‌లో పైలాన్ ఆవిష్కరణ**



నల్లగొండ, జూన్ 28 (ప్రజాకలం) : మూసీ కాలుష్యం కర్కశంగా మారిందని అందుకే ఒట్టేసి చెప్తున్నా.. దేశానికే తలమానికంగా మూసీని ప్రక్షాళన చేసి తీరుతామని, ఎవరు అడ్డం వచ్చినా పండబెట్టి తొక్కుకుంటూ ముందుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని, బీఆర్ఎస్ పాలించి ఎస్ఎల్బీసీని పడావుబెట్టిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల లోపు ఎస్ఎల్బీ సీని పూర్తి చేసి, నల్లగొండకు సాగునీరు పారిస్తామని చెప్పారు.
ఇంకా సింగరేణి టెండరే కాలే.. అప్పుడే అవినీతి అంటూ బిల్లారంగాల ఆరోపణలు చేస్తున్నారని, మూసీ కంపుకంటే వీళ్ల కడుపు కంపు ఎక్కువైందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అభివృద్ధి పైన అసెంబ్లీలో చర్చకు సిద్ధమని అన్నారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా రూ. 13006 కోట్లతో 6,092కిమీ, 441 రహదారుల పనులకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి నల్లగొండ జిల్లాలోని కనగల్ మండల కేంద్రంలో శంకుస్థాపన చేశారు.
అనంతరం ఎన్జీ కాలేజీలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గంగా, యమునా ప్రక్షాళన కంటే మూసీ ప్రక్షాళన దేశానికి ఆదర్శంగా ఉండేలా చేసి తీరుతామని స్పష్టంచేశారు. 30 నెలల పాలనలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగుల ఆత్మ గౌరవం నిలబెట్టామన్నారు. పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం కేసీఆర్ ది అన్నారు. పాలనా కాలమంతా ఎస్ఎల్బీసీని పడావు పెట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీది చెప్పారు. వచ్చే ఎన్నికల్లోపు ఎస్ఎల్బీసిని పూర్తి చేసి నల్లగొండ నేలల్లో సాగునీరు పారిస్తామన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను రూ. 8లక్షల 11 వేల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని వెల్లడించారు. రాష్ట్ర సాధనలో ఎంతోమంది అమరులు అయ్యారని, కొండ లక్ష్మణ్ బాపూజీ, కోమటిరెడ్డి తెలంగాణ కోసం నిహార దీక్షలు చేశారని గుర్తు చేశారు. వంద రూపాయలు పెట్రోల్ తెచ్చుకున్న, రూపాయి అగ్గిపెట్టె దొరకని అగ్గి పెట్టిరావు చేసిన త్యాగం ఏమీ లేదని కేటీఆర్, హరీశ్‌రావుల గురించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని

తరువాయి 2వ పేజీలో...

## నితిన్ నబీన్ పర్యటన ఓ ఫ్లాప్ షో

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణ



హైదరాబాద్, జూన్ 28 (ప్రజాకలం) : బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన ఓ ఫ్లాప్ షోగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ బీజేపీ నాయకులు చిన్న సమావేశాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేకపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో గెలుస్తామని ప్రగల్భాలు పలికే ముందు వాస్తవాలు సరి చూసుకోవాలన్నారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం నుంచి ఉన్న అన్ని అడ్డంకులను తొలగించి ఆ తర్వాత మిగతా విషయాలపై మాట్లాడాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విచారణకు నితిన్ నబిన్ సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. లక్ష కోట్ల కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదో సమాధానం చెప్పాలన్నారు. మతపరమైన రాజకీయం కోసమే పేర్ల మార్పును తెరపైకి తెస్తున్నారు తప్ప, నగర అభివృద్ధిపై బీజేపీ వద్ద ఎలాంటి రోడ్ మ్యాప్ లేదని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.



## రైతులను నిండా ముంచిన సర్కార్

**ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం**

**దమ్ముంటే అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు రా**

**మా ఎమ్మెల్యేలను లాక్కొని ప్రగల్భాలు పలకడం కాదు**

**2034 వరకు అధికారం మాదేనని పగటి కలలు కనొద్దు**

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

2

## మొహర్రం ఊరేగింపులో 15వేల మందిని చంపాలనుకున్నా

### నిందితుడి అంగీకారం..

### ఎలుకల మందు మాత్రల పంపిణీ

### ముగ్గురు మహిళల అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం



ముంబై, జూన్ 28: మొహర్రం ఊరేగింపును విషాదంగా మార్చేందుకు ఓ వ్యక్తి చేసిన యత్నం ముగ్గురు మహిళా వాలంటీర్లు, పోలీసుల అప్రమత్తతతో తప్పినప్పటికీ, దాని వెనుక ఉన్న కుట్ర భయం కలిగించేదిగా ఉంది. ఊరేగింపులో పాల్గొన్నవారికి విషపు మాత్రలు ఇచ్చి కనీసం 15వేల మందిని చంపాలని అనుకున్నట్టు నిందితుడు ఫయాజ్ ప్రేమ్‌జీ పోలీసుల వద్ద అంగీకరించడం కుట్ర తీవ్రతను బహిర్గత పరుస్తోంది. ముంబైలో శుక్రవారం జరిగిన మొహర్రం ఊరేగింపులో పాల్గొన్నవారికి అతడు రోగనిరోధక శక్తి పెంచే మాత్రల పేరుతో ఎలుకల మందు నింపిన క్యాప్సూల్స్‌ను పంపిణీ చేసి ఈ దారుణానికి పాల్పడ్డాడు. మొహరం నాడు జరిపే అషురా ఊరేగింపు రీయే రోడ్‌లోని రహమతాబాద్ శ్మశానవాటిక వద్దకు చేరుకోగానే రద్దీ అధికమయింది. దీనిని అవకాశంగా తీసుకున్న ప్రేమ్‌జీ ఎలుక మందు నింపిన క్యాప్సూల్స్‌ను పంచిపెట్టాడు. మరికొందరి చేత పంపిణీ చేయించాడు.

తరువాయి 2వ పేజీలో...




## చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం

**– మంత్రి దామోదర**

**– చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మంత్రి**

హైదరాబాద్, జూన్ 28 (ప్రజాకలం) : చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రవ్యాప్తంగా 41 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆదివారం రాష్ట్రస్థాయి పల్స్ పోలియో

తరువాయి 2వ పేజీలో...

## 'సర్' అంటే భయమెందుకు?

### మజ్లిస్, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఈసీని విమర్శించడం విడ్డూరం: కిషన్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 28 (ప్రజాకలం) : 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) అంటే మజ్లిస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు భయపడుతున్నాయి. ఆ పార్టీలు ఎన్నికల సంఘంపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నాయి?' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులేనని, బయట రాష్ట్రాల ఉద్యోగులను తీసుకురాలేదని, అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికల సంఘంపై విమర్శలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. ఆదివారం ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...

## మూసీ పుట్టిన చోటును మరిచి.. మూసీ ప్రక్షాళనా?

### ఇది ముమ్మాటికీ కమీషన్ల కోసమే

**కేసీఆర్ పాలనపై సీఎం, స్పీకర్ దుష్ప్రచారం**

**వికారాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



వికారాబాద్, జూన్ 28 (ప్రజాకలం) : సీఎం రేవంత్‌రెడ్డిని పాతకేసుల భయం వెంటాడుతోందని, అందుకే ప్రధాని మోదీకి దామగుండం భూములను అప్పగించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

2

## కలం కౌంటర్



# ఉద్యమకారులందరికీ న్యాయం

మొదటి పేజీ తరువాయి...

ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అధ్యక్షతన ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు,. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తరువాత కేసీఆర్ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను, ప్రాణ త్యాగం చేసిన వారిని విస్మరించి ఎన్నికల్లో ఓడిపోయిన తన కూతురు కవితకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ ఉద్యమకారులను మోసం చేసిందన్నారు. కేసీఆర్ హయాంలో ఆయన కుటుంబసభ్యులకు మాత్రమే న్యాయం జరిగిందన్నారు. కాంట్రాక్టులను ఆంధ్ర పెట్టుబడిదారులకు అప్పగించి ఆస్తులను పెంచుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడి వివరాలు సేకరించి వారిని గుర్తించేందుకు ఆ కమిటీ పనిచేస్తుందని చెప్పారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వడానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు తెలిపారు.

# దేశ ప్రజల ఐక్యతే భారత్ బలం

మొదటి పేజీ తరువాయి...

కొనకుండా ప్రజలు పాత బంగారాన్నే పునర్వినియోగిస్తూ దేశభక్తిని చాటుతున్నారంటూ కొనియాడారు. విదేశీ ప్రయాణాలు వాయిదా వేసుకోవడం, కార్ పూలింగ్, మెట్రో ప్రయాణాల ద్వారా ఇంధనాన్ని ఆదా చేయడం, రైతులు రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని అవలంబించడం వంటి ప్రజా భాగస్వామ్య శక్తే అంతర్జాతీయ సంక్షోభ సమయాల్లో భారతదేశాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రక్షణ రంగంలో జూన్ నెలలో సాధించిన విజయాలు ప్రతి పౌరుడికీ గర్వకారణమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంతో పాటు, అహ్మదాబాద్‌లో జరిగిన 'ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్'లో 102 స్వర్ణాలు సహా 114 పతకాలు సాధించి భారత్ అగ్రస్థానంలో నిలవడంపై క్రీడాకారులను ప్రధాని అభినందించారు. హిందూ మహా సముద్రాన్ని అవకాశాల సముద్రంగా మార్చడమే లక్ష్యంగా సీషెల్స్‌తో కలిసి పని చేస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లిన ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ, ఉన్నతాధికారులతో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆదివారం ఉదయం చర్చించారు.

అనంతరం ఓ ప్రత్యేక కార్యక్రమంలో సీషెల్స్ ప్రభుత్వం ప్రధాని మోదీకి "గార్డియన్ ఆఫ్ ద బ్లూ హారిజన్" పురస్కారాన్ని ఇచ్చి గౌరవించింది. పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి చెందుతున్న ద్వీప దేశాలకు ప్రధాని మోదీ అందిస్తున్న సహకారానికి గుర్తింపుగా సీషెల్స్ అధ్యక్షుడు ప్యాట్రిక్ ఆ పురస్కారాన్ని అందజేశారు.

# మొహర్రం ఊరేగింపులో 15వేల మందిని చంపాలనుకున్నా

మొదటి పేజీ తరువాయి...

అతడు వ్యవహరించిన తీరు అనుమానాస్పదంగా ఉండడంతో ముగ్గురు మహిళా వాలంటీర్లు నిలదీసి అడిగారు. ఆ మాత్రలను మింగొద్దంటూ లౌడ్ స్పీకర్ ద్వారా చెప్పించారు. మరోసారి గట్టిగా అడిగేసరికి అవి రోగనిరోధక శక్తిని పెంచే మాత్రలని నిందితుడు సమా?ధానం ఇచ్చాడు. అయినా నమ్మకం కుదరక ఆ క్యాప్సూల్స్‌ను ముక్కలు చేసి చూడగా వారి అనుమానాలు మరింత బలపడ్డాయి. దాంతో విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు ఆ క్యాప్సూల్‌ను తీసుకున్న సల్మాన్ సయీద్ అనే వ్యక్తికి వాంతులు కావడంతో పాటు కడుపునొప్పితో బాధపడ్డాడు. అతనితోపాటు మొత్తం 11 మంది అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా కోలుకున్నారు. స్పందించిన బైకుల్లా ఏరియా పోలీసులు ప్రేమ్‌జీని ఆ శ్మశానం వద్దే అదుపులోకి తీసుకొని అతడి వద్ద ఉన్న 14,900 క్యాప్సూల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కనీసం 15వేల మందిని చంపాలని అనుకున్నట్టు అతడు పోలీసులకు చెప్పాడు. నిందితుడు ప్రేమ్‌జీ పుణెలోని విమాన్‌నగర్ నివాసి. బీబీఏ చదివిన అతడు అక్కడే పెయింటింగ్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ ఘటన వెనుక ఉగ్రవాదం కుట్ర ఉందన్న అనుమానంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 'సర్' అంటే భయమెందుకు?

మొదటి పేజీ తరువాయి...

పాతబస్తీలో అనేక దొంగ ఓట్లు ఉన్నాయని, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులు, రోహింగ్యాలు హైదరాబాద్‌లోని కొన్ని బస్తీల్లో నివసిస్తున్నారన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. దొంగ ఓట్ల నిర్మూలనకు ఎస్ఐఆర్ సరైన మార్గమని చెప్పారు. ఈ దేశ పౌరుడు కాని ఏ వ్యక్తీ ఓటర్ల జాబితాలో ఉండకూడదన్నారు. దేశం కోసం, హైదరాబాద్ రక్షణ కోసం సర్‌లో పాల్గొనాలని, బీజేపీ కార్యకర్తలు ఒక్క ఇల్లు కూడా వదలకుండా తిరగాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓటును హైదరాబాద్‌కు మార్చుకుంటే రేషన్ కార్డు, పెన్షన్ పోతాయని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, ఓటు హక్కుకు సంక్షేమ పథకాలతో సంబంధం లేదని చెప్పారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రం గత పన్నెండేళ్లలో తెలంగాణ కోసం లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అప్పులు చేస్తూ తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలకు సున్నం కూడా వేయలేని పరిస్థితి వస్తుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ రాజకీయాలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్‌ను, తెలంగాణను రక్షించాలంటే మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కయిందని, ఒక మేయర్ పదవి మజ్లిస్‌కు, ఒక మేయర్ పదవి కాంగ్రెస్‌కు అనే రాజకీయాలను ప్రజలు అంగీకరించరని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను మజ్లిస్ చేతుల్లో పడనివ్వకుండా కాపాడుకోవాలన్నారు.

హైదరాబాద్‌లో పోలీసు అధికారుల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదని, దారుస్సలాం నుంచి నిర్ణయాలు వస్తున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు.

# మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

మొదటి పేజీ తరువాయి...

వాటిని అడ్డుకోవాలని చూస్తే తెలంగాణ సమాజం సహించదన్నారు. ఇప్పటికే వీరిని సామాజిక బహిష్కరణ చేసిందన్నారు. మూసీ కంపు కంటే వీళ్ల కడుపు కంపు ఎక్కువైందన్నారు.

**చర్చకు సిద్ధమని సవాల్**

12 ఏళ్ల బీజేపీ పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలన్నారు. ఎవరు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించారో చర్చకు రచ్చబండలోనైనా, అసెంబ్లీలోనైనా ఎక్కడైనా సిద్ధమని సవాల్ విసిరారు. నర్సరీ నుంచి ఇంటర్ వరకు పాఠశాలల ఆధునికీకరణ చేసి వందల మందిని అంబేద్కర్లను తయారుచేయాలనే లక్ష్యంతో ప్రజాపాలన సాగిస్తున్నామన్నారు. కాళేశ్వరం.. కూలేశ్వరం ఐయిందని, హరీశ్‌రావు.. కాళేశ్వరరావుగా మారాడని.. వారి పాలన అంతా కుటుంబ దోపిడీ.. భవంతులు ఫాం హౌజ్‌ల నిర్మాణం పైనే ఉందన్నారు. ప్రజా పాలన పోవాలంట..పాపాల భైరవుని పాలన రావాలని బిల్లా రంగాలు తిరుగుతున్నారని అన్నారు. వారి పాలనను ప్రజలు ఎందుకు కోరుకుంటారో చెప్పాలన్నారు.

మీరు చేసిన దుర్మార్గాలు ప్రజలకు గుర్తు లేవనుకుంటున్నారా అని కేటీఆర్, హరీశ్‌రావును నిలదీశారు. సింగరేణిలో టెండరే జరగలేదు అవినీతి అంటూ బిల్లా, రంగాలు బయటికి వచ్చి తెగ మొత్తుకుంటున్నారని విమర్శించారు. ఆ కుటుంబం ఎప్పుడు కూడా నిజాలు మాట్లాడదని, నోరు తెస్తే పచ్చి అబద్ధాలేనని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఉన్న 12 అసెంబ్లీ స్థానాలలో తులసి వనంలో గంజాయి మొక్కలా సూర్యాపేటలో ఒకరు ఉన్నారని తెలిపారు.

ఈసారి ఎన్నికల్లో ఆ గంజాయి మొక్కను తొలగించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు అని చెప్పారు. ప్రజల అండదండలతో 2034 వరకు ఇక్కడ మూడు రంగుల జెండా ఎగురుతుందని, కచ్చితంగా ప్రజాపాలన సాగిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్పులు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎంపీలు చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి, మందుల సామేల్, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, ఉత్తం పద్మావతిరెడ్డి, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్ నేతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న కైలాస నేత, గుప్తా అమిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలోనే హ్యామ్ రోడ్లు: మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి**

హ్యామ్ రోడ్ల నిర్మాణం ప్రతిపాదన దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతోందన్నారు. ధాన్యం కొనుగోలులో దేశంలోనే ముందంజలో ఉన్నామని, రాష్ట్రంలో నల్లగొండ జిల్లా ధాన్యం ముందంజలో ఉందన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ రేషన్ కార్డులు అందించి, సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. ఎస్ఎల్బీసీ సొరం గాన్ని పూర్తి చేసి చరిత్ర సృష్టిస్తామన్నారు. బునాది గాని, బస్వాపూర్, డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు.

**మానవీయ కోణంలో పాలన: డిప్యూటీ సీఎం భట్టి**

రాష్ట్రంలో వివిధ పథకాల కింద 90 వేల కోట్లతో రోడ్ల విస్తరణ కార్యక్రమానికి నాంది పలికామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ భవిష్యత్తుకు తలమానికగా మారుతుందన్నారు. జిల్లాలో తాను నక్కల గడి నుంచి పాదయాత్ర చేశానని గుర్తుచేశారు. దశాబ్ద కాలం పాలించిన గత పాలకులు ఎస్ఎల్బీసీని, డిండిని పూర్తి చేయలేదన్నారు. గత పాలన అహంకారంగా సాగితే నేడు మానవీయ కోణంలో పాలన సాగుతోందన్నారు. ప్రజా అవసరాలే మా ఎజెండాగా పనిచేస్తున్నామని, అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వెల్లడించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రం ప్రజల అవసరాలే... వారి ఆకాంక్షల మేరకే ప్రజాపాలన సాగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమిస్తూ ముందుకు పోతామని తెలిపారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ప్రగతి

మొదటి పేజీ తరువాయి...

కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ ఇన్‌చార్జులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆదివారం ఆయన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన పార్టీ బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో మాట్లాడారు. రాష్ట్రాన్ని అవినీతి, కుటుంబ పార్టీలు పట్టిపీడిస్తున్నాయని బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎంఐఎంని ఉద్దేశించి పరోక్షంగా విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి, ఎన్ని హామీలైనా ఇస్తుందని, కానీ.. వాటి అమలు విషయంలో మాత్రం పట్టింపు ఉండదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటీఎంలా మార్చుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ యువతకు యేటా 2 లక్షల ఉద్యోగాలిస్తామని, అధికారం చేతబట్టి, ఆ తర్వాత యువతకు మొండిచేయి చూపించిందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్ల లోనూ బీజేపీ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమదే అధికారమని జోస్యం చెప్పారు. అయితే.. అధికార పగ్గాలు చేతబట్టాలంటే, కార్యకర్తల కృషి ఎంతో అవసరమని నొక్కిచెప్పారు. పార్టీ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు వెళ్లి ప్రతి ఓటర్లను కలిసి, పార్టీ విధానాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కార్యకర్తలు మరింత అంకితభావంతో పనిచేసి భాగ్యనగరంలో విజయబావుటా ఎగురవేయాలని ఉద్బోధ చేశారు. తెలంగాణ ప్రజలపై బీజేపీకి నమ్మకం ఉందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తమను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. దేశ సమైక్యతకు పునాది వేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతనే, ప్రధాని నరేంద్ర మోదీ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ రూపంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. దశాబ్దాల క్రితమే డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆలోచనను సాకారం చేసే దిశగా మనకు మార్గ దర్శనం చేశారని కొనియాడారు. తాను పార్టీ జాతీయ అధ్యక్షుడినైనా, తన అసలు బలం కార్యకర్తలేనని వివరించారు. పార్టీ నిజమైన శక్తి కార్యకర్తలేనని, పార్టీకి ఉత్సాహం, బలం అందించేది కార్యకర్తలేనని కితాబునిచ్చారు. మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం సుపరిపాలన, సేవతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అధికారం అనేది ప్రజలపై పాలన చేయడానికి కాదు ప్రజలకు సేవ చేయడానికి ఒక సాధనం మాత్రమే అని మోదీ చూపించారని కొనియాడారు. తెలంగాణ ప్రజల మద్దతుతో బీజేపీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని నితిన్ నబీన్ తెలిపారు. తెలంగాణను అవినీతి, కుటుంబ రాజకీయాల బంధనాల నుంచి విముక్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీపై ఉందని నొక్కి చెప్పారు. ప్రతి బూత్ పరిధిలో బీజేపీ వికసించేలా పనిచేద్దామని, తెలంగాణలో బీజేపీ విజయాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు. కొందరు బీజేపీ రాష్ట్రానికి కొత్త పార్టీ అని కొందరు అంటున్నారని, కానీ వారికి చరిత్ర పూర్తిగా తెలియదని విమర్శించారు. 1984 లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీకి కేవలం ఇద్దరు ఎంపీలు మాత్రమే గెలిచారని, ఆ ఇద్దరిలో ఒకరు తెలంగాణ ప్రాంతం నుంచే ఎన్నికయ్యారని గుర్తుచేశారు. అప్పటి నుంచే తెలంగాణ ప్రజలు తమ పార్టీపై విశ్వాసం ఉంచారన్నారు. తెలంగాణతో తమ అనుబంధం కేవలం రాజకీయ బంధం కాదు..అది పోరాటం, విశ్వాసం, గౌరవంతో ముడిపడి ఉందన్నారు. 2014 లో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అరాచక పాలన నుంచి బయటపడిందని, ఇప్పుడు అదే మార్పు తెలంగాణలో కూడా రావాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం సంఖ్యాపరంగా తాము వెనుకబడి కనిపించవచ్చని, కానీ బీజేపీ కార్యకర్తల కష్టం, శ్రమ, త్యాగంపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు.

**హామీలను మరచిన కాంగ్రెస్..**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలు చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని, ఆ పోరాటంలో బీజేపీ కార్యకర్తల పాత్ర కూడా ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల కలలను పూర్తిగా సాకారం చేయగలిగేది మోదీ నాయకత్వంలోని బీజేపీ మాత్రమే అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని మొదటి నుంచి చివరి వరకు ఎదిరించి పోరాడింది బీజేపీయేనన్నారు. 'ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు... కానీ కాంగ్రెస్ తన పాత రాజకీయ సంస్కృతినే కొనసాగిస్తున్నది' అని విమర్శించారు. కాంగ్రెస్ కేవలం అధికారంలోకి రావడానికి మాత్రమే హామీలు ఇస్తుంది.. అమలు కోసం కాదు'ని మండిపడ్డారు. తెలంగాణలో బీజేపీని మరింత బలమైన శక్తిగా నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎన్నికల్లో గెలవాలంటే గెలుపు సంకల్పంతో ముందుకు సాగాలని, ప్రతి బూత్ అధ్యక్షుడు, ప్రతి కార్యకర్త మూడు ముఖ్యమైన సంకల్పాలు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించిన తర్వాత కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు.. కానీ కాంగ్రెస్ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదన్నారు. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్... తెలంగాణ యువతను మోసం చేస్తోందని విమర్శించారు. బీజేపీ యువ కార్యకర్తలు కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలకు బలంగా వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తు తో పోటీ చేసే ప్రతి అభ్యర్థిని గెలిపించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఎన్నో సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అవినీతిలో మునిగిపోయాయని, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి ప్రతీకగా మారిందని ఉద్ఘాటించారు. గత బీఆర్ఎస్ సర్కారు పేద ప్రజల కష్టార్జిత ధనాన్ని దోచుకునేందుకు కాళేశ్వరాన్ని ఏటీఎంలా వాడుకుందని దుయ్యబట్టారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ అవినీతిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోందన్నారు. తెలంగాణ ప్రజలకు న్యాయం జరిగే వరకు, అవినీతికి పాల్పడిన దోషులను శిక్షించే వరకు బీజేపీ పోరాటం ఆపదన్నారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని పీవీ నరసింహారావు నాడు సంకల్పిస్తే దాన్ని మోదీ ఆ కలను సాకారం చేశారని అన్నారు.

# రైతులను నిండా ముంచిన సర్కార్



## దమ్ముంటే అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు రా

### మా ఎమ్మెల్యేలను లాక్కొని ప్రగల్భాలు పలకడం కాదు

### 2034 వరకు అధికారం మాదేనని పగటి కలలు కనొద్దు

### మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, జూన్ 28 : తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం మరింత వేడెక్కింది. నల్లగొండలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీశ్ రావు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. మా ఎమ్మెల్యేలను పార్టీలోకి లాక్కొని ప్రగల్భాలు పలకడం కాదు.. దమ్ముంటే వారితో రాజీనామా చేయించి ఎన్నికల బరిలోకి రా.. ప్రజలు ఎవరిని ఉప్పుపాతర వేస్తారో తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు. సీఎం తన పాలనపై నమ్మకం ఉంటే వెంటనే అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు రావాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

2028, 2034 వరకు అధికారంలో ఉంటామని పగటి కలలు కనడం కాదు, సీఎం పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రా అంటూ సూటిగా హెచ్చరించారు. సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలేసి, తన ఎత్తు, భౌతిక రూపం గురించి దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నిన్న కర్ణాటకలో ముగ్గురు సీఎంలతో జరిపిన మీటింగ్ ఏంటి? కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులు కాపాడారా? అని నేను సూటిగా ప్రశ్నిస్తే.. వాటికి సమాధానం చెప్పలేక రేవంత్ రెడ్డి నల్లగొండ వెళ్లి నన్ను పరుష పదజాలంతో తిడుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. నువ్వు ఎక్కడికి పోయినా బీఆర్ఎస్ ను, కేసీఆర్ను తిట్టకుండా ఉండలేకపోతున్నావు అంటే..నీకు కుర్చీ కదులుతోందన్న భయం పట్టుకుందని, నిద్రలో కూడా కేసీఆర్‌నే కలవరిస్తున్నావని ప్రజలకు అర్థమైపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేటలో జరిగిన పార్టీ (బీఎల్ఏ) బూత్ లెవెల్ అసిస్టెంట్స్ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. మహిళలకు రూ.2,500, స్కూటీ, తులం బంగారం, రూ.నాలుగు వేలు పెన్షన్, రెండు లక్షల ఉద్యోగాలు, రైతుబంధు పెంపు వంటి హామీలపై మాట్లాడే ధైర్యం లేకే బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా, ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. రైతులకు దాదాపు రూ.29 వేల కోట్ల రైతుబంధు బకాయిలు పెట్టిందని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని అన్నారు. దేవుడి మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేయనందుకు, రైతు బీమా ఎగ్గొట్టినందుకు, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వనందుకు రాష్ట్ర రైతాంగానికి నువ్వు చెంపలేసుకుని క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై సీఎం చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు ఖండించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 12 కిలోమీటర్ల వరకు పనులు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో 12 మీటర్లు కూడా తవ్వలేకపోయిందని, పైగా ఎనిమిది మంది కార్మికుల ప్రాణాలు బలితీసుకుందని ఆరోపించారు. సింగరేణి టెండర్ల గురించి కూడా నల్లగొండ మీటింగ్‌లో రేవంత్ పచ్చి అబద్ధాలు ఆడాడు. అసలు టెండరే కాలేదని బుకాయిస్తున్నాడు. సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇచ్చి, నీ బావమరిది సృజన్ రెడ్డికి చెందిన శోధా కన్స్ట్రక్షన్కు టెండర్ కట్టబెట్టింది నిజం కాదా? దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టు నేను రుజువు చేస్తానని హరీశ్‌రావు పేర్కొన్నారు. మూసీని శుద్ధి చేస్తా, మూసీలో నీళ్లు పోస్తా అంటున్నావు.. ఆ నీళ్లు ఎక్కడివి? కేసీఆర్ కట్టిన కాళేశ్వరం, మల్లన్న సాగర్ నీళ్లే కదా మూసీకి పోతున్నది. కాళేశ్వరం కూలిపోయిందని అబద్ధాలు చెబుతూనే, సిద్దిపేటలో పంటలు పండిస్తున్న అదే కాళేశ్వరం నీళ్లతో హైదరాబాద్‌కు మంచి నీళ్లు ఇస్తున్నావు అని అన్నారు. తెలంగాణ ఉద్యమ త్యాగాలపై మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని, ఉద్యమ సమయంలో తాము జైలు జీవితం గడిపి 300 కేసులు ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. ఉద్యమకారులపై తుపాకీ గురిపెట్టి, సోనియాను బలిదేవత అన్న వ్యక్తి తెలంగాణ త్యాగాల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎంత ఇబ్బందులు పెట్టినా తెలంగాణ హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదనీ, సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.

# మూసీ పుట్టిన చోటును మరిచి.. మూసీ ప్రక్షాళనా?

మొదటి పేజీ తరువాయి...

నాడు నేవీ రాడార్ ఏర్పాటుకు కేసీఆర్ ససేమిరా అన్నారని, కానీ కాంగ్రెస్, బీజేపీ కలిసే వికారాబాద్ అడవులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉరేశాయని విమర్శించారు. మూసీ పుట్టిన చోటును మరిచి.. మూసీ ప్రక్షాళనా? అని, ఇది ముమ్మాటికీ కమీషన్ల కోసమేనని చెప్పారు. రేవంత్‌రెడ్డి దుర్యోధనుడిలాంటి ఈ పనులు.. ధృతరాష్ట్రుడి లాంటి స్పీకర్ ప్రసాద్‌కుమార్ కు కనిపిస్తలేవా? అని ప్రశ్నించారు. అబద్ధాల పునాదుల మీద నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ఖతమవుతుందన్నారు. రేవంత్ బ్రదర్స్ దోపిడీతో రియల్ ఎస్టేట్ కుదేలైందని తెలిపారు. కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ తదితరులు దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 100 హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని, ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్రంలో అమలవుతున్న ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో యుద్ధానికి సిద్ధం కావాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ పోవాలి, కేసీఆర్ రావాలని నినాదంతోనే ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఆదివారం వికారాబాద్ నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు, సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గౌలికర్ ఫంక్షన్ హాల్లో మెతుకు ఆనంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ 10 ఏళ్ల పాలనపై సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించారు. పదేళ్లలో కేసీఆర్ రెండు లక్షలా 80 వేల కోట్ల అప్పే చేశారని కేటీఆర్ తెలిపారు. కానీ సీఎం, స్పీకర్ లాంటి వాళ్లు కేసీఆర్ 8 లక్షల కోట్లు అప్పు చేసినట్లు తప్పుడు ప్రచారానికి ఒడిగట్టారని చెప్పారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని, ఆ మొత్తాన్ని రైతులకు, పేదల సంక్షేమానికే ఖర్చు చేశారని వివరించారు. సమయానికి మంచినీళ్లు ఇచ్చామని, 200 పెన్షన్‌ను రెండువేలకు పెంచామన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేశామని, సమయానికి రైతుల ఖాతాలో రైతుబంధు వేశామని పేర్కొన్నారు. 7 లక్షల మంది పిల్లలకు ఉచిత చదువులు చదివించామని, 14 లక్షల మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి ఇచ్చామని వివరించారు.

వికారాబాద్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి, జిల్లా కలెక్టర్ కార్యాలయం కట్టించామన్నారు. వికారాబాద్ జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు చేశామని కేటీఆర్ తెలిపారు. రూ.73 వేలకోట్లను 76 లక్షలమంది రైతుల ఖాతాల్లో జమ చేసిన మొనగాడు కేసీఆర్ అని కేటీఆర్ అన్నారు.

**100 హామీల అమలు ఏమైంది?**

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 100 హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి 30 నెలలు గడుస్తున్నా ఎందుకు హామీలు అమలు చేయలేదో ప్రజలకు చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభ పెట్టిన ప్రసాద్‌కుమార్ హామీల హామలుపై ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. దుర్యోధనుడి లాంటి రేవంత్‌రెడ్డి చేసే పనులు ధృతరాష్ట్రుడి లాంటి ప్రసాద్‌కుమార్‌కు కనిపించడం లేదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతకాక అప్పుల పాలయ్యామని చేతులెత్తేశాడనే, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

రేవంత్‌రెడ్డి బ్రదర్స్ గుప్పిట్లో భూమి మొత్తం ఉండడంతో రియల్ ఎస్టేట్ పూర్తిగా స్తంభించిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే కేసులు వేసి అడ్డుపడినట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ 90 శాతం పనులు పూర్తి చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క అడుగు కూడా ముందుకి వేయలేదని స్పష్టం చేశారు. పాలమూరు పనులు జరగకపోతున్నా, వికారాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్లన్నీ గుంతలుగా మారినా స్పీకర్‌కు ఎందుకు కనిపించడం లేదని కేటీఆర్ నిలదీశారు. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉందనే మొద్దు నిద్రలో ఉంటే నష్టం జరుగుతుందని కేటీఆర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. యుద్ధానికి చాలా సమయం ఉన్నా ఇప్పుడే క్షేత్రస్థాయిలో బూతుస్థాయిలో సభ్యత్వం చేయడంతోపాటు చురుకుగా పనిచేయాలన్నారు.

# చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండలో పట్టణ పీహెచ్‌సీలో ఆయన ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంటింటి సర్వేలో భాగంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు వైద్య సిబ్బంది పర్యటిస్తారని, పోలియో చుక్కలు వేసుకోలేని చిన్నారులకు చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలన్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఐదేళ్ల లోపు వయసున్న 40.97 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఏకంగా 38.95 లక్షల (95.1శాతం) మందికి పంపిణీ పూర్తయింది. పల్స్ పోలియో కవరేజ్‌లో 99శాతం లక్ష్యాన్ని సాధించి రంగారెడ్డి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవగా, ఆ తర్వాతి స్థానాల్లో భద్రాద్రి కొత్తగూడెం (98.9శాతం), మెదక్ (98.6శాతం), ములుగు, వనపర్తి( 98.2శాతం), జయశంకర్ భూపాలపల్లి( 98.1శాతం) జిల్లాలు నిలిచాయి.

## గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 95 శాతం పల్స్ పోలియో లక్ష్యం పూర్తి

### వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్

గజ్వేల్:28జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం



నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం తొలి రోజు 95 శాతం లక్ష్యాన్ని సాధించి విజయవంతమైందని శ్రీగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 4,720 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉండగా, వారిలో 4,442 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని వెల్లడించారు.మిగిలిన చిన్నారులకు సోమవారం, మంగళవారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు మరియు తల్లిదండ్రులకు డాక్టర్ బల్బీర్ సింగ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి చిన్నారికి.. పోలియో కవచం..

పటాన్‌చేరు, జూన్ 28 (ప్రజా కలం) ప్రతినిధి

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక



శిబిరంలో నీలం మధు ముదిరాజ్ పాల్గొని వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విడతలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, అపోహలకు తావివ్వకుండా తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు. ప్రతి విడతలో చుక్కలు వేయించడం వల్ల రోగనిరోధక శక్తి మరింత పెరుగుతుందన్నారు. తెలంగాణలో వైద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ఒక్క చిన్నారి కూడా మిగలకుండా వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఎండలు, వానలను లెక్కచేయకుండా సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బందిని అభినందిస్తూ, చర పోలియో కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు..

## గ్రామాల అభివృద్దే ధ్యేయం

**- తెర్పోల్ గ్రామంలో ఓపెన్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ .**

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 28(ప్రజా కలం):

కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ డ్రైన్‌లి నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి గ్రామ సర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంపై గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు మాట్లాడుతూ... ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని, అధికార--ప్రతిపక్ష భేదం లేకుండా నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న నిరెడి బిక్షపతి నివాసం వెళ్లి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పరామర్శించారు.చెల్లగోపులారంలో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు... కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, ఉప సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ మోహన్ గౌడ్, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, డాకూరి శేఖర్, మన్సూర్, సర్పంచ్ రామ్ చందర్, మోహన్, కృష్ణ, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ అనంత రాములు గౌడ్, వార్డు మెంబర్ శివయ్య, రాజు, మాజీ ఎంపీటీసీ రామదాసు, శ్రీను, విష్ణు, శివరాములు, శ్రీకాంత్ రెడ్డి, మహేనుబ్, మహమద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లుట్లలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

**- సమానత్వానికి ప్రతీక ఈ విగ్రహం-మంత్రి దామోదర్ రాజనర్సింహ.**

**- రాజ్యాంగ నిర్మాత స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి .**

**-విద్యను ఆయుధంగా మార్చుకోవాలి -మంత్రి పిలుపు.**





సంగారెడ్డి ప్రతినిధి జూన్ 28( ప్రజా కలం):

శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ విగ్రహం సమానత్వానికి ప్రతీక, సామాజిక న్యాయానికి చిహ్నమని మంత్రి అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఆశాజ్యోతిగా, ప్రతి యువకుడికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేడ్కర్ జీవితం మనందరికీ ఆదర్శమని మంత్రి తెలిపారు. చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొని, చదువుతో ప్రపంచాన్ని గెలిచారని అన్నారు. "పుట్టుక మన చేతిలో ఉండదు, కానీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మన చేతిలోనే ఉంటుంది" అనేది ఆయన ఇచ్చిన గొప్ప సందేశమని గుర్తు చేశారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ బహుభాషావేత్త అని, ఆర్థిక, రాజకీయ, న్యాయశాస్త్రం, చరిత్ర అన్నింటిలో నిష్ణాతుడని మంత్రి కొనియాడారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడారని, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించారని తెలిపారు. దేశానికి ఆయన అందించిన అత్యంత గొప్ప కానుక భారత రాజ్యాంగమని, రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, గౌరవప్రదమైన జీవితాన్ని అందించిందని అన్నారు. అందుకే ఆయనను భారత ప్రజాస్వామ్య శిల్పిగా పిలుస్తామన్నారు. బాబాసాహెబ్ చెప్పిన మార్గంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మానవ గౌరవం కోసం అందరం కలిసి ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. యువత అంబేడ్కర్ జీవితాన్ని చదవాలని, రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని, విద్యను ఆయుధంగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి రాజిరెడ్డి, అంబేడ్కర్ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**- దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్, లింగాపూర్ సర్పంచ్ గాంధారి లత నరేందర్ రెడ్డి.**



సిద్దిపేట ప్రజాకలం జూన్ 28.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్, లింగాపూర్ సర్పంచ్ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కుటుంబం తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. "రెండు చుక్కలు.. పిల్లల జీవితానికి బంగారు బాటలు" అని పేర్కొంటూ, పోలియో చుక్కల ద్వారా చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరిగి, భవిష్యత్తులో అంగవైకల్యం బారిన పడకుండా రక్షణ లభిస్తుందని తెలిపారు.

పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సహకరించాలని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌస్, ఆశా వర్కర్ శారద, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేసి ప్రతి చిన్నారికి రక్షణ కల్పించాలి.

**ప్రారంభోత్సవంలో ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ కే.హైమావతి పిలుపు.**



సిద్దిపేట ప్రజాకలం జూన్ 28.

సిద్దిపేట పట్టణంలోని నాసర్‌పూర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి చిన్నారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఎంతో కీలకమని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి చిన్నారి నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని, ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కే. హైమావతి నాసర్‌పూర్ పట్టణ ఆరోగ్య కేంద్రానికి చేరుకుని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 1995 సంవత్సరం నుంచి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తున్నామని చెప్పారు. జిల్లాలో మొత్తం 94,321 మంది అర్హులైన చిన్నారులు ఉన్నారని, వారికి పోలియో చుక్కలు అందించేందుకు 568 పోలియో బూత్‌లు, 32 ట్రాన్సిట్ పాయింట్లు (బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో) మరియు 37 మొబైల్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఇటుక బట్టీలు, క్వారీలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాల్లోని చిన్నారులను గుర్తించి మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు వివరించారు. ఈరోజు పోలియో కేంద్రాలకు రాని చిన్నారులకు జూన్ 29, సోమవారం మరియు జూన్ 30, మంగళవారం ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లాను పూర్తిస్థాయిలో పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాశాఖ, ఐసీడీఎస్, గ్రామపంచాయతీలు, ఇతర శాఖల అధికారులు వైద్య ఆరోగ్య శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. ధనరాజ్, డీఐఓ డాక్టర్ దీప్తి ప్రియాంక, పీఓ (ఎన్‌సీడీ) డాక్టర్ వినోద్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డెమో నవీన్ కుమార్, హెచ్‌ఈ సత్యనారాయణతో పాటు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీల హవా.. పాలన మాత్రం సున్నా..

పటాన్‌చేరు, జూన్ 28 (ప్రజా కలం) ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు ఆదివారం పటాన్‌చేరు మండలం భానూర్ గ్రామంలో ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు ప్రవళిక నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసలు స్వరూపం ప్రజలకు అర్థమైందన్నారు. రెండున్నరేళ్లు గడిచినా ఎన్నికల హామీలు అమలు కాలేదని మండిపడ్డారు. ప్రభుత్వ సహకారం లేకపోయినా నియోజకవర్గ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకునే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, సాగర్, శివయ్య, నాగేష్, మధు, రవి, సత్తయ్య, మాణిక్యం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## చిన్నారులకు పోలియో చుక్కలే రక్షణ..

పటాన్‌చేరు, జూన్ 28 (ప్రజా కలం) ప్రతినిధి

ఐదేళ్లలోపు చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి సంపూర్ణంగా



రక్షించడమే లక్ష్యంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమానికి పటాన్‌చేరులో ఘన ప్రారంభం లభించింది. డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలియో రహిత దేశ నిర్మాణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు బిక్షపతి, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, షకీల్, వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## ఘనంగా శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు

గజ్వేల్:28జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని తూప్రాన్ రోడ్డులో గల శ్రీ బంగారు మైసమ్మ



తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి. రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం ఆలయ అధ్యక్షుడు తలకొక్కుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ సభ్యులు అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తహసీల్దార్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

### హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

రుద్రంగి, జూన్ 28,(ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలానికి నూతన తహశీల్దార్ భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల 25 లక్షలు మంజూరు కాగా హర్షం వ్యక్తం



చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గత కొన్ని నెలల క్రితం రుద్రంగిలో భూభారతి ప్రారంభోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రాగా తహశీల్దార్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుందని మంత్రికి ప్రభుత్వ విప్ విన్నవించగా స్పందించిన మంత్రి పక్క భవనానికి నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చడం అభినందనీయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో పది సంవత్సరాలు ఏమ్మార్వో కార్యాలయం అద్దె భవనంలో కొనసాగిందని గుర్తు చేసారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి- సర్పంచ్ గండి నారాయణ

రుద్రంగి, జూన్ 28, (ప్రజాకలం ప్రతినిధి)

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ గండి నారాయణ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని



పల్లె దావఖాన్లలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రం గంగానర్సయ్య,1వ వార్డు మెంబర్ గసికంటి ప్రమీల రాజు,14వ వార్డు మెంబర్ ఉప్పులూటీ గణేష్,13వ వార్డు మెంబర్ శీలం స్వాతి మీనయ్య లు పాల్గొని ఫోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 5 సంవత్సరల లోపు పిల్లలందరికి తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, మీరు వేయించే రెండు పోలియో చుక్కలు మీ పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి వెలుగు దివ్వెలని అన్నారు. పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలని, పోలియో మహమ్మరిని దేశం నుండి తరిమేయలని పిలిపునిచ్చారు. హెల్త్ మొబైల్ సెంటర్ ద్వారా ఊరి చివరన ఉన్న పిల్లలకు అలాగే ఇటుక బట్టీల్లో పని చేసే పిల్లలకు వారి వద్దకే వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు.

# మెట్‌పల్లిలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 28 (ప్రజాకలం) అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ కూడలి వద్ద జాతీయ పతాకాన్ని ఘనంగా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరుకాగా, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. జాతీయ సార్వభౌమత్వం, దేశభక్తి భావాలను ప్రతి పౌరునికి చాటిచెప్పే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండాకు వందనం చేసి దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు.





# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### జూన్ 30న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు బీసీ సంఘాల పిలుపు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 28 (ప్రజా కలం) ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని యథావిధిగా అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ సంఘాల పిలుపు మేరకు ఈనెల 30న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే రోజు తరగతులను బహిష్కరించి కలెక్టరేట్, ఆర్డీఓ, ఎంఆర్ఓ కార్యాలయాలను ముట్టడించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీనివల్ల ఉద్యోగాలు, ఉన్నత విద్య అవకాశాలను విద్యార్థులు కోల్పోతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం జారీ చేసిన తాజా జీవోలు విద్యార్థుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ ప్రవేశాలను పాత విధానంలోనే కొనసాగించాలని కోరిన ఆయన, ప్రభుత్వం స్పందించకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో జూలై నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లో ఐదు లక్షల మంది విద్యార్థులతో భారీ విద్యార్థి ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, జెట్టి ప్రదీప్, దానవేణి రాజ్ కుమార్, ఎండీ ముక్తార్, కార్తీక్, ఈశ్వర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - 37 ఏళ్ల తర్వాత కలుసుకుని సందడి చేసిన 1988--89 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు



జగిత్యాల ప్రతినిధి
జూన్ 28 (ప్రజాకలం)

జగిత్యాల రూరల్ మండలం పొలాస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1988--89 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. దాదాపు 37 సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాల రోజుల మధురానుభూతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయులు ఎండి. సమీయుద్దీన్, ఉపాధ్యాయులు వేముల జనార్ధన్, ముదుగంటి సుధాకర్ రెడ్డి, కసోజ్జల సుధాకర్, బాలసంకుల మనోహర్ హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థి దశలో వారి క్రమశిక్షణ, చదువు, పాఠశాల వాతావరణాన్ని గుర్తు చేస్తూ ఉపాధ్యాయులు పలు ఆసక్తికర సంఘటనలను పంచుకున్నారు. ఈ సమ్మేళనంలో దాదాపు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యంగా అమెరికాలో స్థిరపడిన పూర్వ విద్యార్థి జన్మంచి కృష్ణమూర్తి ప్రత్యేకంగా స్వదేశానికి వచ్చి కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఆయన హాజరు కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. సమావేశంలో పూర్వ విద్యార్థులు తమ జీవిత ప్రయాణాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, ఒకే బల్లపై కూర్చొని చదివిన రోజులు, గురువుల బోధనలు, స్నేహితులతో చేసిన అల్లరి, ఆటలు, వార్షికోత్సవాలు, పరీక్షల అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. కొందరు ఆనాటి సంఘటనలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి తమ కృతజ్ఞతను తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. జ్ఞాపకార్థంగా గ్రూప్ ఫొటోలు దిగుతూ, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని నిర్ణయించుకున్న పూర్వ విద్యార్థులు, చివరగా సహపంక్తి భోజనం చేసి మళ్లీ త్వరలో కలుసుకుందామని ఒకరికొకరు వీడ్కోలు పలికారు.

# మండలకేంద్రం లోని ధర్మసాగర్ కాలనీ వాసులకు త్వరలో ఇళ్ల పట్టాల పంపిణి

### కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు ....



ఇబ్రహీంపట్నం
జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి )

మండల లోని ధర్మసాగర్ కాలనీ వాసులు ఈరోజు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వడి నర్సింగ్ రావు ను కలిసి గతంలో మీరు ఇళ్ల పట్టాలు ఇప్పిస్తాము అని అడగగానే నేను గతంలో నే ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లి ప్రత్తిపాదనలు పంపాము అలాగే కలెక్టర్ గారికి దృష్టికికూడా తీసేకెళ్లి వాళ్లకు పట్టాలు అత్యవసరం అని చెప్పావము వీళ్ళు పూర్తిగా నిరుపేదలు అని చెప్పడం జరిగింది పట్టాలు రెడీగా వున్నాయి అని చెప్పి అధికారులతో ఫోన్ లో మాట్లాడి మీకు పట్టాలు త్వరలో నేనే ఇబ్రహీం పట్నం వచ్చిమీకు అందజేస్తాను అని చెప్పారు లబ్ధిదారులు హార్షం వ్యక్తం చేసారు.

# వాసవి క్లబ్ గ్రేటర్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో 'డాన్ టు డస్క్' సేవలు





మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 28 (ప్రజాకలం) :వాసవి క్లబ్ గ్రేటర్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో ఆదివారం 'డాన్ టు డస్క్' పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంను స్థానిక ప్రజలు ప్రసంసిస్తున్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా అరపేట శివాలయంలో భక్తుల సౌకర్యార్థం రెండు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. గోశాలలో ఆవులు నీరు తాగేందుకు సిమెంట్ కుండీలను అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే విధంగా ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్ల జాబితా, రక్తదాతల (బ్లడ్ డోనర్స్) జాబితాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా విద్యలో ప్రతిభ కనబరిచిన మెరిట్ విద్యార్థులను సన్మానించి అభినందించారు. కార్యక్రమం సందర్భంగా స్వాగత బోర్డును కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, వాసవి క్లబ్ అధ్యక్షుడు కొండూరి రాజేశ్, జోన్ చైర్మన్ కోట కిరణ్ కుమార్, కార్యదర్శి గుండా శివ, కోశాధికారి కోటగిరి సంతోశ్, ఎల్మి రవి, చిటిమెల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# మెట్‌పల్లిలో పల్స్ పోలియో విజయవంతం

### వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి జాతీయ పల్స్ పోలియో

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 28 (ప్రజాకలం) మండలంలో పల్స్ పోలియో విజయవంతంగా నిర్వహించబడిందని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని యూపీహెచ్‌సీ సాయిరాం నగర్ కాలనీలో నిర్వహించిన



కార్యక్రమాన్ని వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేశ్వర్, మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి, పట్టణ వైద్యాధికారి డాక్టర్ వాణి సమక్షంలో జువ్వాడి నర్సింగరావు అర్హత కలిగిన చిన్నారికి తొలి రెండు చుక్కల పోలియో మందు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా దేశం పోలియో రహిత హోదాను శాశ్వతంగా కొనసాగించవచ్చని అన్నారు. ప్రజల సహకారం, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమిష్టి కృషితో మెట్‌పల్లి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ రమేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రైసుద్దీన్, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నేడు పల్స్ పోలియో కార్యక్రమంలో ఏవైనా కారణాల వల్ల పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి, రేపు ఇంటింటికీ వెళ్లి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిస్తామని మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి తెలిపారు.

# డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి హామీ

### వెలమ కార్పోరేషన్ చైర్మన్ జువ్వాడి

### మెట్‌పల్లి 3వ వార్డులో పర్యటించిన మున్సిపల్ అధికారులు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 28 (ప్రజా కలం) డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నరసింగరావు హామీ ఇచ్చారు.



ఆదివారం ఆయన మెట్‌పల్లి పట్టణంలోని 3వ వార్డులో ఆదివారం వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు ప్రాంతాలను పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి మెరుగైన పారిశుధ్య వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, వంగ వేణు, బుర్ర మహేందర్, బత్తుల భరత్, సోమిడి ప్రశాంత్, అమ్ముల పవన్, ఆసత శివ, ముత్తునూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన పాత్రికేయుడు జంగం విజయ్ ని పరామర్శించిన మున్సిపల్ కమిషనర్, చైర్మన్

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 28 (ప్రజాకలం) పట్టణానికి చెందిన పాత్రికేయుడు, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్ చేతికి గాయమై ఇటీవల సర్జరీ చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జంగం విజయ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వారు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకుని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, ఖాజా అజీమోద్దీన్, నాయకులు ముఖీం, జెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





## 2వ వార్డులో పోలియో చుక్కలు వేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తుంకుంట ఆంక్షరెడ్డి, మాజీ వార్డ్ కౌన్సిలర్ శాహనాజ్ సమీర్.

గజ్వేల్: 28 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తుంకుంట ఆంక్షరెడ్డి,వార్డు మాజీ కౌన్సిలర్ షహనాజ్ సమీర్.మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఆంక్షరెడ్డి మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని, సమాజాన్ని పోలియో రహితంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్డు పరిధిలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు అందే విధంగా వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాలనీ పెద్దలు, వైద్య సిబ్బంది,అంగన్‌వాడీ టీచర్లు తల్లులు తమ పిల్లలతో కలిసి పాల్గొన్నారు.

## 20 వ వార్డ్ లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

గజ్వేల్:28 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు అందులో భాగంగా 20 వ వార్డ్ లో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్



ఆధ్వర్యంలో పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమంతమైన సమాజ నిర్మాణానికి పోలియో రహిత దేశంగా భారతదేశాన్ని కొనసాగించడానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని,ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం,ఈ బృహత్తర కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయాలని ఈ బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై ఉందన్నారు గతంలో పోలియో చుక్కలు వేసినా, మళ్లీ ఈరోజు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి అని కోరారు, రెండు పోలియో చుక్కలు రెండు జీవితానికి రక్షణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బల్బీర్ సింగ్,హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పద్మారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన అల్లం నారాయణ

కూకట్ పల్లి, జూన్ 28, ప్రజా కలం ప్రతినిధి:

తెలంగాణ ఉద్యమ నాయకులు, ప్రముఖ సినీ నిర్మాత, సీనియర్ రాజకీయ నాయకుడు దివంగత గొట్టిముక్కల పద్మారావుకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన మాజీ ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పద్మారావు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, ఆయన




మృతి రాజకీయలకు తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆంధోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, సంగారెడ్డి జిల్లా మునిపల్లి మాజీ జడ్పీటీసీ సాయికుమార్, ఆస్కాని మారుతీ సాగర్, ఆర్ కె దయసాగర్, నిమ్మల శ్రీనివాస్, నాగరాజు యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రిమ్మనగూడలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

గజ్వేల్:28 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

2026 పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్,సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మల్కగల్ల కరుణాకర్ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాచకొండ నర్సింలు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు



పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోగ్య సిబ్బంది పోలియో నివారణపై అవగాహన కల్పిస్తూ,అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాచకొండ నరసింహులు, గ్రామ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొనారు

# ప్రజలు ఫ్యూచర్ సిటీ కోరుకుంటే సబితమ్మకు ఫార్మాసిటీ కావాలా?

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకుల చేవాకుల పేలితే ఖబర్దార్
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ కుట్రలు
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి జరుగుతే మరో కోకాపేట కావడం ఖాయం
- ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తా అనడం వారికి మూర్ఖత్వానికి నిదర్శనం
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమా
- ఫార్మాసిటీ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు తీయాలనుకుంటున్నారా...
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏనుగు జంగారెడ్డి



మహేశ్వరం, జూన్ 28,(ప్రజా కలం)

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ,టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏనుగు జంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరూ ఫ్యూచర్ సిటీ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఇక్కడ ప్రాంతం అభివృద్ధి చెందడం తోపాటు ఇక్కడ ఉన్న భూములు రేట్లు పెరిగి ఇక్కడ ఉన్న పిల్లలకు ఉద్యోగాలు దొరుకుతాయని సంతోష పడుతూ ఉంటే టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆ పార్టీ నాయకులు ఇక్కడ ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటూ అభివృద్ధి చెందడం వారికి ఇష్టం లేకుండా అడ్డుపడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకుల చేవాకులు పేలుతున్నారని ఖబర్దార్ సబితమ్మ మరొకసారి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మహేశ్వరంలో తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. పది సంవత్సరాలలో మంత్రిగా ఉండి ఏం అభివృద్ధి చేశారో చూపించాలన్నారు.

ఫ్యూచర్ సిటీ పట్ల ప్రపంచ దేశాలే ఇక్కడ అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నాయని భారీ పెట్టుబడుల కోసం ముందుకు వస్తున్నారని అలాంటిది సబితా ఇంద్రారెడ్డి అడ్డుకోవడం మూర్ఖత్వం కాదని వారు ప్రశ్నించారు. భూమి పోయిన రైతులకు పది రేట్లు ఎక్కువగా భారీగా ఇచ్చి ప్లాట్లు కూడా ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని రైతులకు గత ప్రభుత్వ న్యాయం చేయకపోయినా మా ప్రభుత్వం న్యాయం చేశామని అన్నారు. ఫ్యూచర్ రద్దు చేస్తామనడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం కాదా అని అన్నారు. ఫార్మాసిటీ తీసుకువచ్చి ఇక్కడ ప్రజల ప్రాణాలు తీయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి రెడ్డికి దమ్ముంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఫార్మాసిటీ పేరుతో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. సబితా ఇంద్రారెడ్డి కోటి రూపాయలకు భూమి ఇస్తామని అన్నారు కదా మీ భూమి ఉంటే ఇవ్వండి రెండు కోట్లకు ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలు కొనుగోలు చేస్తాం ఇక్కడ రైతులకు ఎకరాకు ఐదు కోట్లు ధర పలుకుతుందని భవిష్యత్తులో కోకాపేట మణికొండ లాగా కోట్ల రూపాయల ధరలు భూములు రేట్లు పెరుగుతాయని అన్నారు. ఫార్మాసిటీ పై ప్రేమ ఉంటే తన సొంత ప్రాంతమైన చేవెళ్లలో ఎందుకు ఏర్పాటు చేయడం లేదని వారు ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీపై సబితా ఇంద్రారెడ్డి రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారా అని అన్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ చేయాలనుకుంటే ఎప్పుడో చేసేవారని ఇక్కడ ప్రజల ప్రేమ తన ప్రాంతం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. మీరు మీ కొడుకు రియల్ ఎస్టేట్ చేసి భూములు ఆక్రమించుకోలేద కబ్జా చేయలేదా అని ప్రశ్నించారు. మహేశ్వరం ప్రజా సంక్షేమ అభివృద్ధి ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. ఫ్యూచర్ సిటీలో విలీనం కావాలని వారి పార్టీ నాయకులు సర్పంచులు కోరుతున్నారని కానీ సబితా ఇంద్రారెడ్డి అడ్డుకుంటున్నారని రాబోయే రోజుల్లో ఇక్కడ ప్రజలు సబితా ఇంద్రా రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఇక్కడి ప్రాంతం ప్రజల అభివృద్ధి చెందడం సబితా ఇంద్రారెడ్డికి ఇష్టం లేక కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ఎవరు అడ్డుపడ్డ ఫ్యూచర్ సిటీ అడ్డుకోలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏనుగు శ్రావణి,పీసీసీ సెక్రెటరీ జానకిరామ్,ఢిల్లీ శ్రీధర్, కొటగాళ్ల రాజ్ కుమార్, మహమ్మద్ రహీం, చెంచు గణేష్, తీగల జగదీష్ రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ సమంత,నరేష్ నాయక్, కొండారెడ్డి,బోధ జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ గడ్డా - మోసగాళ్ళకు అడ్డా

## - అధికారుల అండదండలతో ఫామ్ ల్యాండ్స్ పేరుతో ఘరానా మోసం.

- ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న పట్టించుకోని అధికారులు.
- నమ్ముతే నట్టేట ముంచుతున్న ఫామ్ ల్యాండ్స్ వ్యాపారులు దళారులు.
- ప్రతినిత్యం హైదరాబాదు నుండి డబ్బున్న అమాయకులను తీసుకువచ్చి మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న వైనం.
- ఇట్టి విషయంపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్న ప్రజలు.




సంగారెడ్డి ప్రతినిధి జూన్ 28 (ప్రజా కలం):

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగలిగిద్ద సిర్గాపూర్ మనూర్ కంగ్టి మండలాలలో విచ్చలవిడిగా ఫామ్ లాండ్స్ మోసాలు ఎక్కడ చూసినా ఫామ్ ల్యాండ్స్ బోర్డులు కనిపిస్తాయి.. కొత్త కొత్త వెంచర్లు మాయమాటలు చెబుతూ పక్కనే బీదర్ విమానాశ్రయం ఉంది రైల్వే స్టేషన్ ఉంది బీదర్ చాలా దగ్గరలో ఉంది అని చెప్తూ బురిడీ కొట్టిస్తున్నారు. నారాయణఖేడ్ అడ్డా మోసగాళ్లకు అడ్డాగా మారినట్టుగా యదేచ్చగా అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. హైదరాబాద్ నుండి కార్లలో తీసుకొచ్చిన అమాయక ప్రజలను గుంటల భూములను బుక్ చేసుకుంటే మంచిది లేదంటే వెంచర్ దగ్గర వదిలిపెట్టి వెళ్ళిపోతున్నారు. గత 15 రోజుల క్రితం హైదరాబాదు నుండి ఒక కారులో నలుగురిని అతి తక్కువ ధరలకు భూములు ఇప్పిస్తామని తీసుకువచ్చి తడకల్ మండల పరిధిలో ఒక వెంచర్లో వదిలిపెట్టి పోవడం జరిగింది. కొత్తగా వెంచర్ వేసినప్పుడు గుంటలు సపరేట్ రోడ్లు వేసి అమ్ముతున్నారు అయిపోయాక రోడ్లను కూడా అమ్మేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదు ఈ మోసం అంతా ఇంతా కాదు ఎంత దొరుకుతే అంత దోచుకుంటున్నారు .ఇక్కడ నారాయణఖేడ్ కు మంచి పేరుంది ఆ పేరును వెంచర్లు వేసి నారాయణఖేడ్ పేరును పాడు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయం కి గండిపడుతున్న పట్టించుకోని అధికారులు ఎమ్మార్వో ఆఫీస్ లో పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన అడిగే అధికారులు లేకపోయారు యదేచ్చగా రిజిస్ట్రేషన్లు చేస్తూ చేతులు తెలుపుకుంటున్నారు సి ఆర్ ఆర్ అనే ఫార్మ్ ల్యాండ్ నారాయణఖేడ్ మండలంలోని రుద్రారం గ్రామ శివారులో ఉంది నాగలగిద్ద మండలాలలో కరస్గుర్తి వల్లూరు శివారులో బోర్లు వెలిశాయి చెప్పుకున్నోనికి చెప్పుకున్నంత అక్కడ వెళ్లి చూస్తే మాత్రం వెంచర్లో ఏముంటాయి చెట్లు పెట్టాము కొత్త కొత్త మాటలు చెప్తుంటారు హైదరాబాద్ నుండి అమాయక ప్రజలను తెచ్చి మోసం చేస్తున్నారు ఆదివారం వచ్చిందంటే వందల కార్లు నారాయణఖేడ్ లో ప్రత్యక్షమవుతాయి ఎన్నిసార్లు ఇక్కడికి ఎందుకు వచ్చాయని అడిగినాథుడు ఉండడు ఇక్కడ వెంచర్ యజమానులది ఆడింది ఆట పాడింది పాట చాలామంది లక్షల రూపాయలు పొడ గొట్టుకొని బాధపడుతున్నారు ఎవరినైనా డబ్బులే కానీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. తక్కువ రేట్లకు భూములు కొని ఫార్మ్ ల్యాండ్ అంటూ మోసాలు చేస్తున్నారు ఒక గుంటకు రేటు పెట్టి రెండు గుంటలు రేట్లలో ఒక ఎకరా భూమి వస్తుంది కానీ ఆ హైదరాబాద్ నుండి వచ్చే ప్రజలకు ఇక్కడ రేట్లు తెలియక గుంటల పేరుతో డబ్బులు దొబ్బుకుంటున్నారు నారాయణఖేడ్ నియోజకవర్గం లో చాలా వెంచర్లు ఉన్నాయి ఊరు బోర్లు కనిపియ్యయి కానీ వెంచర్ల బోర్డు మాత్రం ఎక్కడ చూసినా అదే ప్రత్యక్ష మైతాయి ఆ బోర్డులను చూసి అమాయకులను మోసం చేస్తున్నారు గట్టు గుట్ట అనే తేడా లేకుండా బోర్డులు పెట్టి ఫామ్ లాండ్స్ అంటూ తీసుకొచ్చి అమాయకులను మధ్యాహ్నం భోజనం పెట్టి కార్లలో హైదరాబాద్ నుంచి కొంతమంది బ్రోకర్ల ద్వారా జనాలను తరలించి వారికి మంచి భోజనాలు ఏర్పాటుచేసి కొందరు అవినీతి అధికారులు అండదండలతో గుంటలలో భూములు అమ్మకాలు జరుగుతున్నాయి, ఇప్పటికైనా అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.




# ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి: కౌన్సిలర్ గోలి మమత సంతోష్

గజ్వేల్:28 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

పోలియో రహిత సమాజం కోసం అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ అన్నారు.ఆదివారం 2వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్‌తో కలిసి చిన్నారులకు చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గోలి మమత సంతోష్ మాట్లాడుతూ “నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలే రక్షణ” అని పేర్కొన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా చుక్కలు వేయాలని, పోలియో నిర్మూలనకు అందరూ సహకరించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, స్వప్న కాలనీ వాసులు పాల్గొన్నారు.





## దేవిలాల్ తండాలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం.

( వరంగల్/ పర్వతగిరి) జూన్ 28, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండల కేంద్రంలోని దేవీలాల్ తండాలోని అంగన్వాడి సెంటర్లో ఆదివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల భవిష్యత్తు తరాలు బాగుండాలంటే రెండు చుక్కల పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు ప్రతి ఒక్క చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని చిన్నారుల తల్లిదండ్రులను అంగన్వాడి టీచర్ జాటోతు సుమిత్ర కోరినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జాటోతు సుమిత్ర, ఏఎన్ఎం రమ, చిన్నారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం

### ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు..

మల్హర్, జూన్ 28 ప్రజాకలం ప్రతినిధి..

మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో 6వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ టీసీ, స్టడీ సర్టిఫికెట్లతో సోమ, మంగళవారాల్లో పాఠశాలకు వచ్చి నేరుగా అడ్మిషన్ పొందవచ్చునని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉందని ఆయన తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్ చదివే విద్యార్థినులకు ఉచిత హాస్టల్ వసతి కలదు. సిసి కెమెరాల నిఘా, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇక్కడ బోధన సాగుతుంది. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు పిలుపునిచ్చారు.



## గజ్వేల్‌లో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం..

### ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి: వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మభాయ్ నర్సింగ్‌రావు

గజ్వేల్:28 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం పల్స్ పోలియో



కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మభాయ్ నర్సింగ్‌రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి, భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా కొనసాగించడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పోలియో వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వ్యాధి వల్ల అంగవైకల్యంతో పాటు కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. "రెండు పోలియో చుక్కలు నిండు జీవితానికి రక్షణ" అనే సందేశాన్ని ప్రతి కుటుంబం గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, దీనిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి

**-జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి.**

**-పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరమని పిలుపు.**

(వరంగల్ /వర్ధన్నపేట) జూన్ 28 ప్రజాకలం ప్రతినిధి:

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల్లో 12వ వార్డు కౌన్సిలర్ తిరుపెల్లి వాణితో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించా లని విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం పూర్తి విజయవంతమవుతుందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ పోలియో కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. నీలగిరి స్వామి తండాలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, ఆర్టీసీ బస్టాండ్ కేంద్రంలో 1వ వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపరావు, భవానీకుంట తండాలో 4వ వార్డు కౌన్సిలర్ నునావత్ కమిలి, డి.సి. తండా ప్రభుత్వ పాఠశాలలో వార్డు కౌన్సిలర్ మాలోతు దేవేందర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు రమ, కళ్యాణి, అంగన్‌వాడీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తిరుపెల్లి కుమారస్వామి, బక్కతట్ల రాజు, వేంకన్న, పూజారి శ్రీనివాస్, బచ్చు గంగాధర్ రావు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, ఐదేళ్లలోపు ఏ చిన్నారూ పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు.



## ఆర్డీఎఫ్ కళాశాలలో నిర్వహించిన 5 కి.మీ. స్నేహపూర్వక పరుగు పందెం విజయవంతం.

**-- 220 మంది పాల్గొన్న వివిధ పాఠశాల విద్యార్థులు.**

**-- జెండా ఊపి పరుగు పందాన్ని ప్రారంభించిన ఎస్సై బి.ప్రవీణ్ కుమార్.**

( వరంగల్/ పర్వతగిరి) జూన్ 28, ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండల కేంద్రం కల్లెడలోని ఆర్డీఎఫ్--వనితా అచ్చుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద రన్--కల్లెడ (=బఅ టశీతీ చీఱఅశీఅ --ఎఅశ్రీశ్రీఖస్త్రవ జుఎత్‌అశీఅ) పేరుతో 5 కిలోమీటర్ల స్నేహపూర్వక పరుగు పందెం ఆదివారం విజయవంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి పరుగు పందేన్ని ప్రారంభించారు. ఈ పరుగు కల్లెడలోని కళాశాల నుంచి ప్రారంభమై పర్వతగిరిలోని పర్వతాల శివాలయం వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందిస్తాయని అన్నారు. పరుగు పందెంలో పాల్గొన్న మొదటి పది మంది బాలురు, బాలికలను ఎస్సై అభినందించి ప్రోత్సహించారు. అనంతరం పాల్గొన్న వారందరికీ స్నాక్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 220 మంది విద్యార్థులు, యువత, క్రీడాకారులు, గ్రామీణ ప్రాంత ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. ప్రతి నెల మూడో ఆదివారం నిర్వహించే ఈ స్నేహపూర్వక పరుగు పందెంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ హెడ్ రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు, ఏఓ సతీష్, అధ్యాపకులు జయశంకర్, మహేశ్వర్, సంతోష్, సైదులు, దంజ్య, గుంషావళి, ప్రవీణ్ శ్రీలత, ధనలక్ష్మి, తిరుమల, పిడి రాజు, రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఈజిఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన...



మల్హర్ , జూన్ 28 ప్రజాకలం ప్రతినిధి...

రాష్ట్ర ఐటి మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రుద్రారం గ్రామానికి ఈజిఎస్ నిధులు 15 లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ నిధులతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఈరోజు గ్రామంలో ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఇందులో భాగంగా ఐత మల్లారెడ్డి ఇంటి నుండి కొమ్మర రమణ చారి ఇంటి వరకు 10 లక్షల రూపాయల వ్యయంతో, అలాగే ఓడ్నాల సమ్మయ్య ఇంటి నుండి అడిచెర్ల రవి ఇంటి వరకు 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్ల పనులకు గ్రామ సర్పంచ్ చంద్రగిరి సంపత్ కొబ్బరికాయ కొట్టి అధికారికంగా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, తెలంగాణ స్టేట్ ఉపాధి హామీ కౌన్సిలర్ మెంబర్ దండు రమేష్, డైరెక్టర్ సంగెం రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నస్పూరి తిరుపతి పాల్గొన్నారు.

వార్డ్ మెంబర్లు టేకు రవళి బుచ్చయ్య, మోతుకు సంధ్యారాణి మహేష్, కొమ్మర విజయలక్ష్మి స్వామి, గాదె గట్టయ్య, చంద్రగిరి అశోక్, భాసిక అశోక్, గాదె రాము, జాడి అనసూయ సమ్మయ్య, జాడి రాజశేఖర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగెం సత్తయ్య, కొమ్మర రమేష్, బొంతల రమేష్, కొమ్మరి తిరుపతి, ఐత పెద్దిరాజీ రెడ్డి, పార్టీ కార్యకర్తలు మరియు రుద్రారం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

**-ధర్మారం పోలియో బూత్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద.**

**-75,621 మంది చిన్నారులకు పోలియో చుక్కల లక్ష్యం.**

(వరంగల్ ) జూన్ 28 ప్రజాకలంప్రతినిధి:

దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 0 నుంచి



5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు 456 పోలియో బూత్‌లు, బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 16 ట్రాన్సిట్ పాయింట్లు, 21 మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల 75,621 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డా. ఐ. ప్రకాష్, డా. ఆర్. రాజమౌళి, డా. ఇక్తదార్ అహ్మద్, డా. సాజిదా, డా. అరుణ్ జోషి, స్థానిక వైద్యాధికారులు డా. శౌర్య శరణ్య, డా. నేహ ఫాతిమా, సీహెచ్ఓ బొడ్డు ప్రసాద్, డిప్యూటీ డెమో ఎస్. వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్లు కూల్చితే ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

**-ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరిక**

కంటోన్మెంట్ : జూన్ 28:ప్రజా కలం:

బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ ఛత్రిగడ్డ సర్వే నెంబర్ ఒకటి పరిధిలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు అండగా నిలిచిన ఆయన, శని, ఆదివారాల్లో కోర్టులు ఉండవనే దొంగచాటున ఈ కూల్చివేతలు జరిపారని మండిపడ్డారు. చెరువులు, నాలాలు



కాపాడుతుందనుకున్న హైడ్రా.. నేడు పేదల పాలిట పెనుభూతంగా మారి నిజ స్వరూపం బయటపెట్టుకుందని విమర్శించారు. ఈ భూమి ప్రభుత్వానిదా, ప్రైవేటా లేక పురావస్తు శాఖదా అనేది ముందుగా రెవెన్యూ అధికారులు తేల్చాలని డిమాండ్ చేశారు. కష్టపడి 50, 60 గజాలు కొనుక్కుని ఇండ్లు కట్టుకున్న హమాలీలు, కూలీల పొట్టగొట్టడం దుర్మార్గమన్నారు. ఆనాడే లేఅవుట్లు చేసిన బ్రోకర్లు, అధికారులను వదిలేసి, పేదలను వేధించడం సరికాదని, అక్రమంగా అమ్మిన పెద్దలను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. పేదల ఇండ్లు ముట్టుకుంటే బస్తీలను ఏకం చేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని, దీనిపై సీఎంకు లేఖ రాస్తానని ఈటల హెచ్చరించారు.

కన్నీరుమున్నీరవుతున్న బాధితులు:

రెక్కాడితే గానీ డొక్కాడని తాము బంగారం తాకట్టు పెట్టి, అప్పులు చేసి 50, 60 గజాల స్థలాన్ని రూ.18 లక్షల వరకు పోసి కొనుక్కున్నామని బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. ఇన్నాళ్లూ రిజిస్ట్రేషన్లు చేసి, ట్యాక్సులు వసూలు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు ఉన్నఫళంగా ఇండ్లు కూల్చేస్తే పిల్లలతో ఎక్కడికి వెళ్లాలని, తమకు న్యాయం చేయాలని భాదితులు ఆవేదన వ్యక్తం చేశారు.






## కల్వకోల్ గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన 8 వా వార్డ్ మెంబర్ కొండని స్వాతి శేఖర్

మహేశ్వరం, జూన్ 28,(ప్రజా కలం)

మహేశ్వరం మండల పరిధిలోని కల్వకోల్డ్ గ్రామ పంచాయతీ ఆవరణలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ కొండని స్వాతి శేఖర్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గతంలో ప్రపంచ వ్యాప్తంగా పోలియో అంటే పెద్ద వ్యాధిగా భావించి ప్రజలందరూ భయపడేవారు. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న పల్స్ పోలియో వ్యాక్సిన్ ను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ మమత అంగన్వాడి టీచర్ సంతోష తదిదారులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### కల్వకోల్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

మహేశ్వరం, జూన్ 28,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కల్వకోలు గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాట్లాడుతూ పోలియో అనేది పిల్లల్లో శాశ్వత వైకల్యానికి కారణమయ్యే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు. పోలియోను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పిల్లల ఆరోగ్య రక్షణలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని, గ్రామంలో ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉపసర్పంచ్ జనార్ధన్ గౌడ్ బక్కని రవి మాదిగ ఆయమ్మ బక్కని మమత, అంగన్వాడి టీచర్ సంతోష, ఎర్ర నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు మేలు సర్పంచ్ వై.శైలజ రెడ్డి

ప్రజా కలం న్యూస్ (గద్వాల ప్రతినిధి)

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో మేలని సర్పంచ్ వై.శైలజ, శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలజ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధిని శాశ్వతంగా నివారించొచ్చనని తెలిపారు. అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించి, చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుదామని ఆమె పిలుపునిచ్చారు. ఇవాళ, రేపు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు... ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక స్టాక్ పాయింట్ లో జరిగిన అక్రమాల పై నోరుమెదపని గిరిజన సొసైటీ

- అక్రమాలు చేసిన వారికే మరల ఇసుక ర్యాంప్ నిర్వహణ యత్నం ....
- తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తి కనుసన్నల్లో గిరిజన సొసైటీలు..
- ఇసుక అక్రమాలకు పాల్పడిన నిర్వాహకులు పై సీ బీ ఐ విచారణ జరిపించాలి.
- హ్యూమన్ రైట్ ఏపీ లీగల్ సెల్ చైర్మన్,ప్రముఖ న్యాయవాది అవులూరి. సత్యనారాయణ

ఎటపాక, జూన్ 28 ప్రజాకలం ప్రతినిధి

పోలవరం జిల్లా,ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ లోని ఇసుక స్టాక్ పాయింట్ వన్ లో ఇటీవల మైనింగ్ అధికారులు చేపట్టిన విచారణలో స్టాక్ -1 పాయింట్ లో జరిగిన అక్రమాలపై ఇసుక గుండాల పంచాయతీ గిరిజన సొసైటీ నోరు మెదపకపోవడం ఆశ్చర్యానికి తావిస్తోంది. విహారి ట్రాన్స్ పోర్ట్ కంపెనీ సుమారుగా 5000 క్యూబిక్ మీటర్లు రూ. 50 లక్షలు అక్రమాలు జరిగాయని మైనింగ్ అధికారులు తేల్చారని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ అన్నారు .



ఇంత జరుగుతున్నా గిరిజన సొసైటీ వారు మాత్రం ఖండించకపోవడం ఆశ్చర్యానికి తావిస్తుంది. అలానే ఈ సంవత్సరం కూడా గుండాల ఇసుక ర్యాంప్ నిర్వహణ బాధ్యతలు మళ్లీ గత సంవత్సరం నడిపిన వారికి కట్టబెట్టడానికి గిరిజన సొసైటీ వారు ప్రయత్నాలు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది. ఇసుక ర్యాంప్ జరుగుతున్న అవకతవకలు పై ఉన్నత అధికారులు విచారణ పూర్తి కాకముందే కొంతమంది వ్యక్తుల కన్ను గుండాల ఇసుక ర్యాంప్ పై పడింది. గుండాల నుండి తెలంగాణా ప్రాంతానికి ఇసుక రవాణా చేయాలనీ ఉద్దేశ్యంతో గుండాల ఇసుక ర్యాంప్ పై కన్నెశారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలనీ మంచి ఉద్దేశ్యంతో ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశ పెట్టారు. తక్కువ ధరకే ఇసుకను సరఫరా చేసినను ప్రభుత్వ ఆశయాలను గండి కొట్టడానికి కొంతమంది ఇసుక రాబందులు ఏజెన్సీ లో వాలిపోతున్నా రు. కానీ మైనింగ్ అధికారులు క్షేత్ర స్థాయికి వచ్చి నిజాన్ని నిగ్గ తేల్చి 5000క్యూబిక్ ఇసుక అక్రమం జరిగిందని, కానీ ఈ అక్రమ ఇసుక రవాణా కు పాల్పడిన వ్యక్తులు పై సీ బి ఐ విచారణ చేపిస్తే ఇసుక అక్రమ సరఫరా చేసిన వారికి దీనికి సహాయం సహకారం అందించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుకోవాలని సత్యనారాయణ ఆరోపించారు. ఏజెన్సీ లో పేసా చట్టాన్ని అలాగే 1/70యాక్ట్ కూడ పగడబందిగా అమలు చేస్తూ ఇసుక ర్యాంప్ నిర్వహణ భాధ్యత ప్రభుత్వ అధికారులు ఆధ్వర్యంలో గిరిజన సోసైటీలకు అప్పగిస్తే గిరిజనల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుంది.



# గ్రామంలో అక్రమ తొవ్వకాలను అడ్డుకున్న సర్పంచ్

- -అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టరీత్యా శిక్షలు తప్పవు
- -గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నాం -అక్రమాలు చేస్తే సాహించెదిలేదు
- -నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ ఉద్వేగ పూరితమైన వ్యాఖ్యలు

(నందిగామ జూన్ 28 ప్రజా కలం):ప్రతినిధి

నందిగామ గ్రామ సమీపంలో ఉన్న పురవీధ వెంచర్లో కొందరు బి ఆర్ ఎస్ నాయకులు అక్రమంగ మట్టి తొవ్వకాలుచేసి వారి సొంత స్థలంలో పోసుకోవటం జరుగుతుంది. పురవిధ వెంచర్లో.. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలను అడ్డుకున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ పోలీస్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు అక్రమ మట్టి తవ్వకాలను పరిశీలించిన సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మట్టి తరలించిన భూ బకాసురులను వదలొద్దని డిమాండ్ చేసారు మట్టి తవ్వక సమాచారం అందిం ఆదివారం ఉదయం సర్పంచ్ తో పాటు పాలక వర్గం సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు అక్రమ మట్టి తవ్వకాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి తన అనుచర వర్గంతో రాత్రి వేళలో మట్టి తవ్వకాలను జరిపి తన స్వంత ప్లాట్ లో పోసుకోవడం విడ్డూరంగా ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. హిటాచితో బావిలా త్రవ్వి వదిలేస్తే అందులో పశువులు,మనుషులు,మూగజీవాలు పడి చస్తే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న భూ బకాసురులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి, షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాకలి నర్సింలు డిమాండ్ చేశారు. అక్రమ తవ్వకాలను పరిశీలించిన వారిలో, వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, శివగళ్ళ ప్రవీణ్, శివగళ్ళ సురేష్, బొమ్మ గళ్ళ నర్సింలు,టైలర్ కృష్ణ, కిట్టు, కుమ్మరి సురేష్, నాయకులు తడకల జంగయ్య, శివగళ్ళ సుమన్, కేశమోని రామచంద్రి, అంజయ్య యాదవ్, తదితరులు ఉన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం.

-- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మార్వో వెంకటస్వామి.



( వరంగల్/పర్వతగిరి) జూన్ 28, ప్రజాకలం ప్రతినిధి.

భవిష్యత్తు తరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పర్వతగిరి మండల ఎమ్మార్వో వెంకటస్వామి పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమాన్ని వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్వో వెంకటస్వామి, డిప్యూటీ తహసిల్దార్, మాజీ ఎంపీటీసీ బోట్ల ఉపేంద్రలతో కలిసి చిన్నార్లకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు వయసు గల ప్రతి ఒక్క చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. మండలంలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా ఉండిపోకూడదనే లక్ష్యంతో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీటీసీ బోట్ల ఉపేంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వాలు చేపడుతున్న ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, జిఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు బూత్‌ల వద్ద చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేస్తూ సేవలందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే ప్రధాన లక్ష్యం

### పెద్దపల్లి సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

ప్రజా కలం న్యూస్ గద్వాల ప్రతినిధి

పెద్దపల్లి గ్రామంలో ఆదివారం ప్రతి వీధి వీధి కి బ్లీచింగ్ పౌడర్ చలించడం జరిగింది. సర్పంచ్ శిరీష మాట్లాడుతూ ఊరే అభివృద్ధి దెయంగా పనిచేస్తానని, వర్ష కాలం వస్తుంది కావున అందరు జాగ్రత్త వహించాలని దోమలు, నుండి ఎలాంటి జబ్బులు రాకుండా చూసుకోవాలని మన ఊరు ను ఆదర్శ గ్రామం గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి నర్సింలు, వార్డు మెంబర్ పావని వెంకటేశ్,నరేందర్, ఈశ్వరన,పంపయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ధ్వజస్తంభం నిర్మాణానికి భారీ విరాళం

### రమ్య ఇండస్ట్రీ సిడి ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి

ప్రజా కలం న్యూస్ గద్వాల ప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని నేతివానిపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి కి గద్వాల నియోజకవర్గం రమ్య ఇండస్ట్రీ సిడి ఆఫీస్ లో ఆదివారం బండ్ల రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆంజనేయస్వామి ధ్వజస్తంభం నిర్మాణానికి లక్ష యాభై రూపాయలు గ్రామ సర్పంచ్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా స్వామి వారి ఆశీస్సులు ఉండాలని గ్రామ సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు గ్రామస్తులు ఆయనకు భగవంతుడు మంచిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్, మాజీ సర్పంచ్ హనుమంతు, పెద్ద ఈరన్న, నాగేంద్ర, పరమేష్, చిన్న, తిమ్మలు, నడిపి వీరన్న, శివన్న, చిన్న కర్రన్న, ఆటో పిటి సవరణ, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.



## పద్మభూషణ్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి ఘన సన్మానం

భద్రాచలం, జూన్ 28 ప్రజాకలం ప్రతినిధి :

పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి భద్రాచలంలో ఘన సన్మానం నిర్వహించారు. భారతీయ వైద్య సంఘం (ఐఎంఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొని డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వైద్య రంగంలో డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అందించిన విశిష్ట సేవలు దేశానికి గర్వకారణమని కొనియాడారు. వైద్య రంగంలో ఆయన సాధించిన విజయాలు యువ వైద్యులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ రామేశ్ చంద్ర, డాక్టర్ కాంతారావు, డాక్టర్ క్రాపా విజయ్, డాక్టర్ పవన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ శ్రీరామ అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ అబ్బినేని శ్రీనివాసరావు, రామారావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# దమ్మన్నపేటలో బాలగొని వెంకన్నకు కాంగ్రెస్ నేతల ఘన నివాళి

-బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా. -ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు పరామర్శ.

(వరంగల్ /వర్ధన్నపేట) జూన్ 28 ప్రజాకలం ప్రతినిది: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన బాలగొని వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడీ రాజ్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పోషాల వెంకన్న గౌడ్ కలిసి బాలగొని వెంకన్న పార్థివదేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మెరుగు రాజాలు, ఉపసర్పంచ్ మెరుగు రమేశ్, న్యాలం రాజు, దుబ్బ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పటి పోలియో చుక్కలే రేపటి భవిష్యత్తులో పునాదులు

## -మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని

## -మండలవ్యాప్తంగా 93.35 శాతం పోలియో నమోదు

## -మండల వైద్య అధికారి శ్రీవాణి

భుదాన్ పోచంపల్లి జూన్ 28 ( ప్రజా కలం )

నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో పోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని పల్స్ పోలియో కార్యక్రమని ఆదివారం అత్యంత విజయవంతంగా నిర్వహించారు. దేశవ్యాప్త పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని పోచంపల్లి



మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా ఐదేళ్లలోపు వయసున్న చిన్నపిల్లలకు పోలియో నివారణ చుక్కల మందు (డ్రాప్స్) వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మండల వైద్య అధికారి డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ పోచంపల్లి మండలంలోని 35 పోలియో కేంద్రాలలో ఆదివారం రోజు 3680 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగింది అన్నారు. ఒకవేళ ఆదివారం పోలియో చుక్కలు వేయించుకొని వారు ఉంటే సోమవారం,మంగళవారం రోజు లలో ఇంటింటికి సర్వే చేసి ఎవరైనా మిగిలిన పిల్లలు ఉంటే వారికి పోలియో చుక్కలు అందించడం జరుగుతుంది అని తెలియజేశారు.

# విద్యాహక్కు చట్టం వెంటనే అమలు చేయాలి

## -బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్

భుదాన్ పోచంపల్లి జూన్ 28 ( ప్రజా కలం )

బహుజన ప్రజాశక్తి తలపెట్టిన విద్యా హక్కు చట్టం వెంటనే అమలుపరచాలని పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రం ఆదివారం రోజు ఉదయం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులచే విద్యకు హక్కు చట్టం గురించి తగు సూచనలను బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య హక్కు చట్టం వెంటనే అమలుపరచాలి ప్రైవేట్




విద్యాసంస్థల అధిక ఫీజులు దోపిడిని వెంటనే అరికట్టాలి అన్నారు. ప్రతి మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి విద్యకు బడ్జెట్లో 25% శాతం నిధులు కేటాయించాలి. ప్రైవేటు, కార్పొరేటు విద్యా సంస్థలలో నూటికి 25% ఉచిత అడ్మిషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలి. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఐఐటి,ఎంసెట్, యూపీఎస్సీ లాంటి కాంపిటీషన్ కోర్సులకు సంబంధించిన కోచింగ్ సెంటర్లు ప్రభుత్వమే నిర్వహించాలి. ఇందిరాపార్కు వద్ద చేపట్టబోయే రిలే నిరాహార దీక్షలను కూడా జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని లేకుంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమం లో చెరుకు వెంకటేశం, కుక్క బాల నరసింహ,పేదల సుధాకర్, పోతగళ్ల శ్రీను,కుక్క శివ,కుక్క లింగస్వామి, పోతుగల్ల శ్రీధర్, పేదల సంజీవ,పేదల భాస్కర్, నల్ల యాదగిరి, నల్ల మహేందర్,కుక్క కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత

వలిగొండ జూన్ 28 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామనికి చెందిన కందుల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం రోజున జరిగిన దశదిన కర్మకి పదవ తరగతి స్నేహితుడు కొండం కృష్ణమూర్తి (వార్డు మెంబర్),రాజు (మృతిని) కుటుంబాన్ని పరామర్శించి ఒక క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుల శ్రీను, కందుల మహేష్,హైమద్, జువ్వగాని మధు,గణేష్, కందుల శివ,బోనాల మహేందర్,బందారపు నవీన్,పెంటయ్య, మల్లేష్,శేఖర్,స్వామి,శంకరయ్య,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# నీటి లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి:పంతుల సాయికుమార్



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) జగద్గిరిగుట్ట రింగుబస్తి రోడ్డులో ఏళ్లుగా కొనసాగుతున్న నీటి లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఎఐఎస్ యువ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, TPCC రాష్ట్ర నాయకులు పంతుల సాయికుమార్ పటేల్ అధికారులను కోరారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...

జగద్గిరిగుట్ట కన్యాకా పరమేశ్వరి ఆలయం నుండి రింగుబస్తి రోడ్డు మార్గంలో, వేద పాఠశాల ఎదురుగా ఏళ్లుగా నిరంతరంగా రోడ్డుపై నీరు ప్రవహిస్తోంది. స్థానికుల సమాచారం ప్రకారం ఈసమస్య కొత్తది కాదు. గత ప్రభుత్వ హయాం నుంచే ఈ ప్రాంతంలో వస్తున్న నీటిని గోవిందరాజ స్వామి కోనేరులోకి మళ్లించే ఏర్పాటు ఉండేదని స్థానికులు చెబుతున్నారు.

తాజాగా౯ణRAA చర్యల నేపథ్యంలో కోనేరు ప్రాంతంలో మార్పులు జరిగిన తర్వాత, ఆ నీరు మళ్లించే మార్గం మూసుకుపోవడంతో ప్రస్తుతం అదే నీరు రోడ్డుపైకి వస్తోందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై సంబంధిత శాఖలు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి. ఈనీరు జగద్గిరిగుట్ట కొండపై ఉన్న వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి వస్తోందని కొందరు, భద్రకాళి ఆలయం వెనుక ప్రాంతం ఊడ నుంచి వస్తోందని మరికొందరు, ఇంకొందరు డ్రైనేజ్ నీరని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నీరు మంచినీరా? డ్రైనేజ్ నీరా? అనే విషయాన్ని అధికారులు వెంటనే నిర్ధారించాలి.

ప్రస్తుతం కన్యాకా పరమేశ్వరి ఆలయం నుండి ఫంక్షన్ హాల్ మీదుగా మగ్దుం నగర్ రోడ్డు వరకు ప్రతిరోజూ నీరు ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రోడ్లు దెబ్బతినడం, దోమల వ్యాప్తి, దుర్వాసన, ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోందన్నారు.

అందువల్ల GHMC, హైదరాబాద్ వాటర్ బోర్డు, డ్రైనేజ్ శాఖ, HYDRAA తదితర సంబంధిత అధికారులు సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించి, నీటి మూలాన్ని గుర్తించి, శాశ్వత డ్రైనేజ్ లేదా పైప్‌లైన్ ఏర్పాటు చేసి ఈ సమస్యకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పరమేష్, జీవన్, రాహుల్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్‌పల్లి లయన్స్ క్లబ్‌కు మూడు ప్రతిష్ఠాత్మక 'దిల్సే' అవార్డులు




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 28:

నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలానికి చెందిన లయన్స్ క్లబ్ మరో అరుదైన మైలురాయిని అందుకుంది. సమాజ సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న ఈ క్లబ్‌కు ప్రతిష్ఠాత్మక 'దిల్సే అవార్డ్స్–-2026' దక్కాయి. ఆదివారం హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో క్లబ్‌కు మూడు బెస్ట్ ఎక్సలెంట్ అవార్డులు లభించాయి. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఏ. అమర్‌నాథ్ రావు చేతుల మీదుగా కమ్మర్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లుక్క గంగాధర్ ఈ అవార్డులను ఘనంగా అందుకున్నారు. సేవలు ఆదర్శప్రాయం: డిస్ట్రిక్ట్ గవర్నర్ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులను, సభ్యులను డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్‌నాథ్ రావు ప్రత్యేకంగా అభినందించారు. సమాజ అభ్యున్నతికి కమ్మర్‌పల్లి లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు ఎంతో ఆదర్శప్రాయమైనవని ఆయన కొనియాడారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాల నిర్వహణతో పాటు నిరుపేదలకు నిరంతరం చేయూతనిస్తూ ప్రజాదరణ పొందుతోందని ప్రశంసించారు. మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలుకమ్మర్‌పల్లి మండలానికి ఈ స్థాయి అంతర్జాతీయ గుర్తింపు రావడం పట్ల క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టి, సమాజ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడతామని వారు పేర్కొన్నారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ, కొత్తూర్ సర్పంచ్ నలిమెల రేవత్ గంగారెడ్డి, ట్రెజరర్ తెడ్డు రమేష్ తదితర లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.




# నిరుపేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎస్.ఎస్.కె సమాజ్ సభ్యులందరికీ నా అభినందనలు: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపై గల సహస్రార్జున దేవాలయం వద్ద ఎస్.ఎస్.కె.సమాజ్, కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన " నిరుపేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ" కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నిరుపేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తూ ఎస్ఎస్కే సమాజ్ సంఘం సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అంతకుముందు సహస్రార్జున దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షులు హనుమంతరావు, సహస్రార్జున టెంపుల్ ఫౌండర్ గోల్కొండ ఓం ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ రఘు, సభ్యులు దశరథ్, రాజ్ కుమార్, శివ, నాగేందర్, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్క... ప్రతీ బిడ్డకు రక్ష:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) పల్స్ పోలియో కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా 129 – సూరారం కాలనీ డివిజన్ శివాలయనగర్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.... ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. నిండైన జీవితానికి రెండు చుక్కలు విధిగా వేయించడం మన బాధ్యత అన్నారు.

ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జనరల్ సెక్రటరీ సిద్దిక్, సీనియర్ నాయకులు కోలా శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, వారాల వినోద్, స్థానిక బస్తీ వాసులు శివ, వెంకటేష్, మహేశ్వర్ రెడ్డి, ఎల్లారెడ్డి, డేవిడ్, హేమలతరెడ్డి, సరితలు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని సద్వినియోగం చేసుకోవాలి:బిఆర్ఎస్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద లబ్ధిదారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను ఆదివారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్దిదారులకు అందజేశారు.

ఎల్వోసీ మంజూరు లబ్దిదారులు :-

125 – గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన మరియాల తులసి బాయ్ భర్త ఎం. శ్రీనివాస్ (రూ.2.00 లక్షలు) మంజూరు కాగా.... 128 – చింతల్ డివిజన్ చంద్రగిరి నగర్ కు చెందిన ఆది ఆంధ్ర చిన్న గిడ్డన్న తండ్రి చిన్న ఎర్రన్న (రూ. 1.10 లక్షలు), రుడామేస్త్రి నగర్ కు చెందిన ఆదిబ్ ఉన్నిసా బేగం భర్త సయ్యద్ అహ్మద్ (3.25 లక్షలు)లకు మంజూరు. 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన అయ్యిల్ల తనిష్క్ గౌడ్, తండ్రి మహేష్ గౌడ్ (రూ. 60,000/–), కూకుట్ల చిన్నమ్మ భర్త కె శివయ్య (రూ.2 లక్షలు) మంజూరైయ్యాయి. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, రషీదా మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు కస్తూరి బాలరాజ్, కర్నెకంటి మల్లేష్, మక్సూద్ అలీ, బస్వరాజ్, కేపీ.వెంకటేష్, ఎండి.యూసుఫ్, బలరాం రెడ్డి, మెహ్రూన్నిసా బేగం, శేఖర్ రావు, ఆకుల ప్రభాకర్ గుప్తా, సామ్రాట్, దాసరి లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, విజయ్, ప్రకాష్, ప్రభాకర్ లు ఎల్వోసీ పత్రాలను అందజేశారు.



## బాలాజీ లేఔట్ కాలనీ లో పర్యటించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) గాజులరామారం సర్కిల్ బాలాజీ లేఔట్ లోని కాలనీల వాసులు ఎదుర్కొంటున్న అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీ మరియు మంచినీటి సమస్యలను కాలనీలలో తిరుగుతూ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...తమ యొక్క సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి మరియు ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వీలైనంత తొందరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం ఓక్షిత కాలనీ అసోసియేషన్ సభ్యులు తాము ఎదుర్కొంటున్న వివిధ మౌలిక సమస్యల గురించి ఆయనకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి, కాలనీవాసులు అంజన్న, శ్రీనివాస్, వెంకట అప్పన్న, వెంకటరెడ్డి, శేఖర్, కృష్ణ, వెంకట్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురప రాజు, అనిల్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వలిగొండ జూన్ 28 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామనికి చెందిన కందుల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం రోజున జరిగిన దశదిన కర్మకి మృతుని కుటుంబానికి ఇందూర్ విద్యా సంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి,ఐదు వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

అలాగే కందుల నాగరాజు 50 కిలోల బియ్యం,కందుల రాకేష్ 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుల శ్రీను, కందుల మహేష్,హైమద్ కొండం కృష్ణమూర్తి,జువ్వగాని మధు,కందుల శివ,బోనాల మహేందర్,బందారపు నవీన్,పెంటయ్య,మల్లేష్, శేఖర్,స్వామి,శంకరయ్య, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.





# ఉప సర్పంచ్ల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 ప్రజా కలం : ఎల్లారెడ్డి మండల ఉప సర్పంచ్ ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు కరిచేవుల రాజు యాదవ్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా కొట్టాల సాయిరాం, మద్దూరి భాగయ్య, జనరల్ సెక్రెటరీగా మైలారం భాను, కార్యదర్శిగా వడ్డే నర్సింలు, అడ్వైజరీ కమిటీ సభ్యులుగా శివలింగరాజు, సతీష్ నీరుడి, పెద్దబోయిన విట్టల్, గోరుగంటి నాగరాజు, బెస్త నరేష్, మంచె కృష్ణయ్య, పుట్టి దేవ సాయం, కురుమ అంజయ్య లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచ్లు బాధ్యతా యుతంగా మెలుగుతూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. అలాగే ఏ ఉప సర్పంచ్ కు ఇబ్బందులు ఏర్పడినా వారికి అండగా నిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటర్ జాబితా కోసమే 'సర్'

### - ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ప్రభాకర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 ప్రజా కలం : పారదర్శకమైన ఓటర్ జాబితా రూపొందించడం



కోసమే కేంద్ర ఎన్నికల కమిషన్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ చేపట్టిందని ఎల్లారెడ్డి ఆర్టీవో ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పోలింగ్ నెంబర్ 252 లో బి ఎల్ ఓ ఎన్యుమరెషన్ పత్రాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ సర్వే కోసం వచ్చే బిఎల్ఓ లకు సహకరించి పారదర్శకమైన ఓటర్ జాబితా తయారీ కోసం సహకరించాలని తెలిపారు. ప్రజాస్వామ్యం లో పారదర్శకమైన ఓటరు జాబితా ఎంతో అవసర మన్నారు. ఈ ప్రక్రియ జులై 24 వరకు నిరంతరాయం గా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ స్వాతి తదితరులు పాల్గొన్నారు..

# విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం







కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాలు, గ్రామాలు, గిరిజన తండాల్లో కూడా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఆర్టీసీ బస్టాండ్లు, ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల శిబిరాల్లో చిన్నారులకు వారి వారి తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

# అక్లూర్ గ్రామ పంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమం

నిజామాబాద్,(ప్రజా కలం (ప్రతినిధి) జూన్ 28:

వేల్పూర్ మండల పరిధిలోని అక్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జిన్నా జనార్దన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఏ ఒక్క మారుమూల బిడ్డ కూడా విస్మరణకు గురికాకుండా చూడాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఉచిత ఆరోగ్య సేవలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త షాహిన్, ఆశా వర్కర్, నర్సు, అంగన్వాడీ టీచర్లు బయమ్మ, శ్యామల, ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ శ్రీవిద్య మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



# బట్టాపూర్‌లో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్: విజేతగా 'ఎస్ ఆర్ హెచ్' జట్టు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 28:

ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామ శివారులో గల సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన గ్రామ స్థాయి క్రికెట్ క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీలలో గ్రామానికి చెందిన ఎస్ ఆర్ హెచ్ , ఆర్ ఆర్ ఆర్ , ఆర్ ఏ ఎల్ జట్లు తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఆర్ ఏ ఎల్ జట్టుపై ఎస్ ఆర్ హెచ్ జట్టు ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన ఎస్ ఆర్ హెచ్ టీం కెప్టెన్ గోరె జట్టుకు రూ. 25,000 నగదు బహుమతి, రన్నరప్‌గా నిలిచిన ఆర్ ఏ ఎల్ అంజి జట్టుకు రూ. 10,000 ద్వితీయ నగదు బహుమతిని



అందజేశారు. మూడవ స్థానంలో నిలిచిన ఆర్ ఎస్ బి సామంత్ రెడ్డి టీంను ప్రజాప్రతినిధులు, గ్రామ యువకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బట్టాపూర్ ఉపసర్పంచ్ మూడ్ దయానంద్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ఇలాంటి క్రికెట్ క్రీడలు నిర్వహించడం చాలా సంతోషక రమైన విషయమన్నారు. క్రీడలు యువకుల్లో మానసిక ఉల్లాసాన్ని, ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చిల్క కిషన్, విడిసి అధ్యక్షుడు వేణు గౌడ్, సభ్యులు కాటిపల్లి చిన్న రెడ్డి, గద్దల ముతేన్న, భూక్యా శివ నాయక్, క్రీడాకారులు అజీమ్, ఉగ్గెర నవీన్, కొండా రామ కృష్ణ, పాకాల గంగాధర్ గౌడ్, వెంకట్ నాయక్, పవన్ గౌడ్, కటికే శ్రీనివాస్, రాహుల్, శ్యామ్, మేధారి రమేష్, మహేందర్, కటికే శశి కాంత్, సలావుద్దీన్, అవినాష్, గోలి కైలాష్, బాలే శ్రీధర్, గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై ఉన్నతాధికారుల తనిఖీ

### - పనులు ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని ఆదేశం
### - సీఏఓ/ఆర్ఎస్ సందీప్ జైన్‌కు ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ ఘన సన్మానం

మల్కాజ్‌గిరి, జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే సీఏఓ/ఆర్ఎస్ సందీప్ జైన్, సీపీఎం ఎల్. సాంబశివరావు శనివారం క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన అధికారులు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



ఈ సందర్భంగా ఎంఎంటీఎస్ ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు నూర్ సందీప్ జైన్‌కు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌ను ప్రయాణికులు ఊహించని రీతిలో ఆధునిక విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దుతున్న రైల్వే అధికారులకు నూర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తయితే ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి. ప్రసాదరావు, సమీర్ కుమార్, బి. వెంకటేశ్వర్ రావు, గతి శక్తి ప్రతినిధులు, నాగేశ్వర్ రావు, సాయినాథ్ (ఎలక్ట్రికల్), నాగార్జున (ఇండ్‌వెల్), వీరభద్రయ్య, వివేక్ (సివిల్ వర్క్స్), యుగంధర్ (ఎలివేషన్ వర్క్స్) తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు భవిష్యత్తుకు రక్షణ

### - కాంగ్రెస్ నాయకుడు తీగుల్ల ప్రభాకర్

గజ్వెల్, జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి)

దేశవ్యాప్త జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం లక్ష్మాపూర్ గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ 11 వ వార్డులో ఐదేళ్లలోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ఆదివారం నాడు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యూత్ కాంగ్రెస్ నాయకుడు తీగుల్ల ప్రభాకర్ చిన్న పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ఉన్న ప్రతి బిడ్డకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి భవిష్యత్తుకు రక్షణ కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్ భాగ్య లక్ష్మి , ఖాదర్ పాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికీ సర్' కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాకర్

'ఇంటింటికీ సర్' ('ఇంటింటికి సర్వే)లో భాగంగా స్థానిక ప్రతినిధి తిగుల్ల ప్రభాకర్ చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజల వివరాలను సేకరిస్తూ కార్యక్రమ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రజల వద్దకు వెళ్లి సర్వే పత్రాల అందజేత కార్యక్రమంలో భాగంగా తిగుల్ల ప్రభాకర్ గృహాలను సందర్శించి, స్థానిక కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సర్వేకు సంబంధించిన పత్రాలను, వివరాలను స్వయంగా వారికి అందిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు స్థానిక మహిళలు మరియు యువకులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సర్వే ద్వారా ప్రజల అవసరాలను,



అర్హతలను గుర్తించి తగిన సేవలు అందించడానికి వీలవుతుందని నిర్వాహకులు తెలిపారు.

# TG20 రంగారెడ్డి రైజర్స్ ప్రెస్ నోట్

### -అర్యన్ కారియప్ప, అవనీష్ రావు రాణించగా
### రంగారెడ్డి రైజర్స్ పాలమూరు స్ట్రైకర్స్‌పై విజయం

హైదరాబాద్, జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ శ్రీనిధి యూనివర్సిటీ TG20లో శుక్రవారం జరిగిన రెండో మ్యాచ్‌లో రంగారెడ్డి రైజర్స్ పాలమూరు స్ట్రైకర్స్‌పై ఆరు వికెట్ల తేడాతో అద్భుతమైన విజయం సాధించింది. అర్యన్ కారియప్ప నాలుగు వికెట్ల పతనంతో పునాది వేయగా, అవనీష్ రావు మరియు జ్ఞాన ప్రకాష్ రెడ్డి బ్యాట్‌తో విజయాన్ని నిర్ధారించారు.

**స్ట్రైకర్స్ బ్యాటింగ్:**

స్ట్రైకర్స్ జట్టు మొదటి రెండు ఓవర్లలోనే 2/2కి పడిపోయి తీవ్ర ఒత్తిడిలో చిక్కుకుంది. బి. పున్నయ్య చైతన్య రెడ్డిని (0 బంతుల్లో 1), తనయ్ త్యాగరాజన్ ప్రగ్నయ్ రెడ్డిని (3 బంతుల్లో 1) వరుసగా పెవిలియన్‌కు పంపారు. విఘ్నేష్ రెడ్డి, రోహిత్ రాయుడుతో కలిసి పునర్నిర్మాణానికి ప్రయత్నించి 5 ఓవర్లకు స్కోరును 26/2కి తీసుకెళ్ళాడు. అర్యన్ కారియప్ప రోహిత్ రాయుడు (12 బంతుల్లో 7)ను పవిలియన్‌కు పంపడంతో పవర్‌ప్లే ముగిసేనాటికి స్కోరు 31/3కి పడిపోయింది. షాదాబ్ అహ్మద్ (15 బంతుల్లో 22) మధ్య ఓవర్లలో తోడయ్యాడు. 10 ఓవర్లకు స్కోరు 63/4కి చేరింది. 15వ ఓవర్లో కారియప్ప మళ్ళీ మధ్యక్రమాన్ని చిన్నాభిన్నం చేయడంతో స్కోరు 98/6కి పడిపోయింది. తర్వాత తనయ్ విఘ్నేష్ రెడ్డి (46)ను 16వ ఓవర్లో వెనక్కి పంపడంతో స్ట్రైకర్స్ ముగింపు దశలో కుప్పకూలింది. రవి కిరణ్ కారియప్ప బౌన్సర్‌కు తలకు దెబ్బ తగలడంతో రిటైర్డ్ హర్ట్ అయ్యాడు; కన్కషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన పృథ్వీ రెడ్డి కూడా చివరి ఓవర్లో వెనక్కి వెళ్ళడంతో స్ట్రైకర్స్ 19.1 ఓవర్లలో 130 పరుగులకే ఆలౌట్





అయింది --- సీజన్‌లో సంయుక్తంగా అత్యల్ప స్కోరు.

**రైజర్స్ బ్యాటింగ్:**

రైజర్స్ ఓపెనర్లు జ్ఞాన ప్రకాష్ రెడ్డి మరియు అవనీష్ రావు ఆరంభం నుండే చెలరేగిపోయారు. ఆరు ఓవర్లకే 66/0కి చేర్చారు. 9వ ఓవర్ నాటికి ఓపెనింగ్ భాగస్వామ్యం 87 పరుగులకు చేరింది. అనంతరం ఋషభ్ బాస్లాస్ జ్ఞాన్ ప్రకాష్‌ను (27 బంతుల్లో 47) వెనక్కి పంపాడు. అయినా అవనీష్ రావు ఆగలేదు --- 11వ ఓవర్ నాటికి జట్టు స్కోరును 100కి దాటించాడు, 32 బంతుల్లో 50 పరుగులతో తన అర్ధ శతకాన్ని పూర్తి చేశాడు. తనయ్ మరియు ఆదిత్య జవ్వాజి ప్రశాంతంగా ముగింపు దశను నడిపారు. తనయ్ బౌండరీతో మ్యాచ్‌ను ముగించగా, రైజర్స్ 14 ఓవర్లలో 131/4 పరుగులు చేసి ఆరు వికెట్ల తేడాతో, ఆరు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది.

సంక్షిప్త స్కోర్లు:
పాలమూరు స్ట్రైకర్స్: 19.1 ఓవర్లలో 130 ఆలౌట్
(విఘ్నేష్ రెడ్డి 46, షాదాబ్ అహ్మద్ 22। అర్యన్ కారియప్ప 4/31, భువనగిరి పున్నయ్య 2/17)
రంగారెడ్డి రైజర్స్: 14 ఓవర్లలో 131/4
(అవనీష్ రావు 50, జ్ఞాన ప్రకాష్ రెడ్డి 47। ఋషభ్ బాస్లాస్ 2/24, రతన్ తేజ 1/17)
**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్: అర్యన్ కారియప్ప**



# పిల్లల ఆరోగ్య రక్షణకు పోలియో చుక్కలు వేయించండి

**- రెండు రోజుల పాటు ఇంటింటికీ వ్యాక్సిన్ పంపిణీ.**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

రాజన్న సిరిసిల్ల, జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి): ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్‌సీలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ




సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశం పోలియో రహిత హోదాను కొనసాగించాలంటే ప్రతి విడతలో 0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమన్నారు. జిల్లాలో ఐదేళ్లలోపు 41,147 మంది చిన్నారులకు వ్యాక్సిన్ అందించేందుకు 393 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదివారం బూత్‌లలో వ్యాక్సిన్ అందించగా, సోమవారం, మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయని చిన్నారులను గుర్తించి వ్యాక్సిన్ అందజేస్తారని చెప్పారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి తల్లిదండ్రి వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే భవిష్యత్‌లో విద్య, క్రీడలు తదితర రంగాల్లో రాణిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, డీఎంహెచ్‌వో ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

**- పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి) : ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వైద్యశాఖ చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏంజల ఆల్ఫ్రెడ్, ప్రాంతీయ ఆసుపత్రి వేములవాడ సూపరింటెంట్ డాక్టర్ రవీందర్, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పవిత్ర, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సంపత్, వైద్యులు నయీమ, దివ్యశ్రీ, జిల్లా డేటా మేనేజర్ కార్తీక్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూము మధు, కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, కో–ఆప్షన్ మెంబర్ దుర్గం విజయ--పరుశురాం, వైద్య సిబ్బంది ఆశ వర్కర్ లు మెరుగు కవిత, సుభద్ర(PHN} , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహారావు జయంతి వేడుకలు

**- ప్రభుత్వ సలహాదారులు అర్కల వేణుగోపాలరావు**

**- తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్**

**- రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంగు రాఘవరావు**

మహేశ్వరం, జూన్ 28, (ప్రజా కలం)

ఆర్థిక సంస్కరణల రూపకర్త. దార్శనికుడు రాజనీతిజ్ఞులు బహుభాషా కోవిదులు అపర చాణుక్యులు బ్రాహ్మణ ముద్దుబిడ్డ భారత మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు జయంతి ( 105 సం) సందర్భంగ పివి జ్ఞానభూమి ( పివి ఘాట్ ) నెక్లెస్ రోడ్ లో ప్రభుత్వ సలహాదారులు అర్కల వేణుగోపాలరావు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్, వైస్ చైర్మన్



పొన్నాడ సుబ్రహ్మణ్య వరప్రసాద్, బడంగ్ పేట మరియు రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంగు రాఘవరావు,ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ సభ్యులు వేముల రవికుమార్ సిరిపురం నరేందర్, యాదగిరి రావు, బ్రాహ్మణ పెద్దలు ఒక్కలంక శ్రీనివాస్, స్వర్గీయ పీవీ నరసింహారావు, సత్యనారాయణ మూర్తి, నెక్లెస్ రోడ్ లో పివి ఘాట్ లో పివి గారి సమాధి దగ్గర చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. పీవీ నరసింహారావు తమ అత్యుత్తమ పాలనతో సంస్కరణలతో దేశ భవిష్యత్తుకు చూపిన దశ దిశ స్మరిస్తూ వారి సేవలను కొనసాగిస్తూ వారి స్ఫూర్తితో ముందుకు సాగటమే వారికి మనమిస్తున్న ఘనమైన నివాళి అని తెలియజేస్తూ బడంగ్పేట్ రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం తరఫున నివాళు లర్పిస్తున్నామని అన్నారు.

# బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్‌కు ఎంపీ రఘునందన్ రావు సన్మానం

సిద్దిపేట:28 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

ఇటీవల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన నత్తి శివకుమార్‌ను మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ,పార్టీ బలోపేతానికి నత్తి శివకుమార్ సమర్థవంతంగా కృషి చేసి, ఎస్సీ



మోర్చాను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,మున్సిపల్ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్,పట్టణ ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్,మడుగురి నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెప్యాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్‌లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం.

**0--5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి- మండల వైద్యాధికారి డా.మహారాజ్.**

సిద్దిపేట ప్రజాకలం జూన్ 28.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డా. మహారాజ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జననం నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు



సూచించారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకూడదని, అవసరమైతే ఇంటింటికీ వెళ్లి కూడా చుక్కలు వేయించేలా వైద్య బృందాలు చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి కార్యక్రమానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

**- ప్రతి చిన్నారికి పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న**

**- ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**

మహేశ్వరం జూన్ 28 (ప్రజా కలం)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో–ఆర్డినేటర్ శ్రీ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి దిండు శ్రీనివాస్ గౌడ్ గారు అల్మాస్‌గూడ వార్డు కార్యాలయం, రాజీవ్ గృహకల్పలోని బస్తీ దవాఖానా, అలాగే మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# 11 వ వార్డు లో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వార్డు కౌన్సిలర్ భవాని కరుణాకర్**

గజ్వేల్:28 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ కొలిచెలిమి భవాని కరుణాకర్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో



కీలకమని పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు, తల్లులు తమ చిన్నారులతో కలిసి పాల్గొన్నారు.

# దౌల్తాబాద్--రాయపోల్ 23 గ్రామాలకు మహిళా సమాఖ్య భవనాల మంజూరు.



సిద్దిపేట ప్రజాకలం జూన్ 28.

దౌల్తాబాద్--రాయపోల్ ఉమ్మడి మండలంలోని 23 గ్రామాలకు రూ. 2.30 కోట్ల వ్యయంతో మహిళా సమాఖ్య భవనాలు మంజూరు కావడం హర్షణీయమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి తెలిపారు. మహిళల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరుకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రత్యేక కృషి, నిరంతర చొరవ కారణమని ఆయన అన్నారు. వారి సహకారంతో మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం ద్వారా సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, గ్రామీణ ప్రగతికి ఈ భవనాలు కీలకంగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సర్పంచ్‌లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకువచ్చి, నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఉమ్మడి దౌల్తాబాద్ మండల ప్రజల తరఫున, మహిళా సంఘాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న కార్యక్రమాలు ఇదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే దౌల్తాబాద్ ఉమ్మడి మండల అభివృద్ధికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నిరంతరం కృషి చేస్తానని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి తెలిపారు.

# సిగాచీ బాధితులకు న్యాయం జరగాలి.

**- సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాద జరిగి జూన్ 30కి ఏడాది.**

**- బాధిత కుటుంబాలకు తక్షణమే మిగిలిన నష్టపరిహారం ఇవ్వాలి.**

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం .**

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 28 (ప్రజా కలం)

పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి జూన్ 30కి ఏడాది అవుతుందని, నేటికీ బాధిత కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు సంగారెడ్డి లో జరిగిన సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా బీరం మల్లేశం మాట్లాడుతూ సిగాచీ పరిశ్రమల్లో జరిగిన ప్రమాద ఘటన దేశంలోనే పెద్దదని అన్నారు. 54మంది కార్మికుల మృత్యువాత పడ్డారని అనేక మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. వారిని అదుకునే నాధుడే లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చనిపోయిన మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పినారని, కంపెనీ యాజమాన్యం కూడా కోటి రూపాయలు ఇస్తామని చెప్పి నేటికి అమలు కాలేదని అన్నారు. మొత్తం 24 కోట్ల 61 లక్షల 21 వేల 290 రూపాయలు మాత్



## ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### - టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, ప్రతినిధి జూన్ 28: (ప్రజా కలం):
పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అందరి బాధ్యత అని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు.
చిన్నారుల ఆరోగ్య
వంతమైన భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలే రక్షణ కవచమని అన్నారు. జిల్లాలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పల్స్ పోలియోకార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించా లన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. లలిత కుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ వనితా సంతోష్, కౌన్సిలర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు అన్యాయం చేయద్దు

### - ముద్దం నర్సింహా యాదవ్

### అనుమతి ఇచ్చిన అధికారుల పై చర్యలు లేవా?



కంటోన్మెంట్:జూన్ 28
ప్రజాకలం ప్రతినిధి
హస్మాత్ పేట్ సర్వే నంబర్ ఒకటిలో ఇండ్లు నిర్మించుకున్న పేద ప్రజలకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని మాజీ కార్పొరేటర్ ముద్ధం నర్సింహా యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో నిరుపేదలు తీవ్ర భయాం దోళనల మధ్య బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు సదరు భూమి ప్రభుత్వా నిదా లేక ప్రైవేటుదా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని, గతంలో ఇక్కడ పేదలకు భూములు అమ్మిన వారి వివరాలను సేకరించి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాలని ఆయన కోరారు. బాధిత పేద ప్రజల పక్షాన నిలబడి ఈ భూమి వివాదంపై హైడ్రా కమిషనర్, జిల్లా కలెక్టర్‌లను కలిసి వినతిపత్రం అంద జేస్తామని నర్సింహా యాదవ్ స్పష్టం చేశారు. వంద గజాల కంటే ఎక్కువ భూమి కలిగి ఉన్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నా తమకు అభ్యంతరం లేదని, కానీ వంద గజాల కంటే తక్కువ స్థలంలో ఇండ్లు కట్టు కున్న నిరుపేదలను రోడ్డున పడేయకుండా వారికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలను ఇబ్బందులకు గురిచేస్తే సహించే ది లేదని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బోయిని పల్లి పరిధిలోని అస్మత్‌పూర్ సర్వే నంబర్ 1 లో గల పురావస్తు శాఖకు చెందిన ప్రభుత్వ భూమిలో సాగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధన లకు విరుద్ధంగా పురావస్తు శాఖ భూములను ఆక్రమించి పక్కా గృహాలు నిర్మిస్తున్నా అధికారులు పట్టిం చుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ, విద్యుత్ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, ఆయా నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. నియమ నిబంధనలను పూర్తిగా తుంగ లో తొక్కి అక్రమ కట్టడాలకు తాగునీరు, విద్యుత్ కనెక్షన్లు ఎలా ఇస్తారని స్థానిక నాయకులు అధికారులను నిలదీశారు. తక్షణమే స్పందించి ఆయా కనెక్షన్లను నిలిపివేయ డంతో పాటు, అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆక్రమణదారులకు కొమ్ముకా స్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై ఉన్నతాధి కారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ భూమి అమ్మి సొమ్ము చేసుకున్న వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదలు ఇళ్ల కోసం ఎదురుచూస్తుంటే, మరోవైపు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణల పాలు కావడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఆక్రమణలను అడ్డుకుని ప్రభుత్వ భూమిని కాపాడా లని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఇండ్లు నిర్మాణం చేసుకుని జీవిస్తున్న అర్హులైన పేద ప్రజలు ప్రభుత్వం సాయం చేయాలని కోరారు. కొద్ది మంది మోసగాళ్లు ఉచ్చులో చిక్కు కుని రోడ్డు పాలైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ఆదుకో వాల న్నారు. నిజమైన పేద ప్రజలకు ఇంది రమ్మ ఇళ్లను కేటాయించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేసి ఫార్మాసిటీ పేరుతో పోటీ చేసి గెలవాలి

- సబితా ఇంద్రారెడ్డి 17వేల కంపెనీలు తెచ్చినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా
- 420 అబద్ధాలతో పదేళ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది కాదా...
- ఫ్యూచర్ సిటీ ని అడ్డుకోవాలని చూస్తే మీ ఫ్యూచర్ లేకుండా పోతుంది జాగ్రత్త
- పదేళ్లలో మహేశ్వరం అభివృద్ధి చేయకుండా నాశనం చేయలేదా..
- మీరు అభివృద్ధి చేయరు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటారా...
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చిల్లర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- కేటీఆర్ సబితా ఇంద్రారెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి






మహేశ్వరం, జూన్ 28, (ప్రజా కలం)
సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేసి ఫార్మాసిటీ పేరుతో పోటీ చేసి గెలవాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి సవాల్ విసిరారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతుతో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని చూసి కేటీఆర్‌కు ఓర్వలేకపోతున్నారు. 420 అబద్ధాలతో పదేళ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో రైతురాజ్యం కేటీఆర్ అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. మహేశ్వరంలో బహిరంగ సభలో బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ సబితా ఇంద్రారెడ్డి అబద్ధాలు మానుకోవాలి నిజాలు మాట్లాడాలి లేని పక్షంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘాటుగా విమర్శించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ నీ అడ్డుకోవాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మహేశ్వరం మండలంలో బిఆర్ఎస్ సర్పంచులు తమ గ్రామపంచాయతీలను ఫ్యూచర్ సిటీలో విలీన తీర్మానం చేయకుండా అడ్డుకోవడం అభివృద్ధిని అడ్డుకోవడం తగదన్నారు తక్షణమే బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మండల సర్పంచులు తమ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఫ్యూచర్ సిటీ లో విలీనం చేయాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ సిటీలో కోటి రూపాయలకు భూమి ఇప్పిస్తామని మాట్లాడిన సబిత ఇంద్రారెడ్డి తక్షణమే భూమి కొనడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని మహేశ్వరం ప్రాంతంలో కోటి రూపాయలకు భూమి ఇప్పియ్యాలి లేని పక్షంలో మహేశ్వరం ప్రాంత ప్రజలకు అబద్ధపు మాటలు .మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. మహేశ్వరం మెయిన్ చౌరస్తాలో కేటీఆర్ సబితా ఇంద్రారెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, సర్పంచ్ మల్లేష్ యాదవ్, యాదగిరి గౌడ్,అల్లే కుమార్, సర్పంచ్ గోల్లూరి రాజు ధన్ రాజ్,సునీత ఆంధ్య నాయక్,సర్పంచ్ రాజు నాయక్,పాండు నాయక్, మహిళా అధ్యక్షురాలు సమత,ఆవుల యాదయ్య,సరికొండ మల్లేష్, సామిడి గోపాల్ రెడ్డి,పున్న గణేష్,అందుగుల సత్యనారాయణ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులతో కలిసి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఏఐసీసీ - విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి

మహేశ్వరం, జూన్ 28, (ప్రజా కలం)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నాదర్గుల్ డివిజన్ పరిధిలోని అయోధ్య కాలనీ వాసులు తమ కాలనీలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ



సమస్యలను వివరించేందుకు ఏఐసీసీ -విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి ని ఆహ్వానించారు. కాలనీకి చేరుకున్న బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి స్థానికులతో కలిసి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత ఏఈ హరీష్ కి ఫోన్ చేసి కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థ, దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని పూర్తిగా వివరించి, సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన ఏఈ హరీష్ గారు రేపు కాలనీని స్వయంగా సందర్శించి పరిశీలించి, రోడ్లు మరియు డ్రైనేజీ అభివృద్ధి పనులను కొత్త ప్రతిపాదనల ద్వారా శాంక్షన్ చేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి కి అయోధ్య కాలనీ వాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రమణ రాజు – అయోధ్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సిల్వేరి శ్రీధర్,నాగేశ్వరరావు, సైదోజి, నరేంద్ర, సాయి కృష్ణ, రాకేష్,కృష్ణ, మధుసూదన్ రెడ్డి, సురేష్ బాబు, శ్రీరాములు, బాలు కుమార్,మాలకొండయ్య, శ్రీకాంత్ (జగన్) తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అక్రమ తరలింపుపై ఉక్కుపాదం

- బాధ్యులపై శాఖాపరమైన చర్యలు.. తొలగింపులు, సస్పెన్షన్లు.
- అధికారులకు షోకాజ్ నోటీసులు.. మరిన్ని చర్యలు తప్పవు: కలెక్టర్




రాజన్న సిరిసిల్ల, జూన్ 28 : ( ప్రజా కలం ప్రతినిధి): ప్రభుత్వ ధాన్యం అక్రమ తరలింపు వ్యవహారంలో జిల్లా యంత్రాంగం కఠిన వైఖరి అవలంబించింది. ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేసిన నేపథ్యంలో తాజాగా శాఖాపరమైన చర్యలను కూడా వేగవంతం చేసింది. ఈ మేరకు పలువురిని ఉద్యోగాల నుంచి తొలగించగా, మరికొందరిని సస్పెండ్ చేశారు. పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కోనరావుపేట మండలం మల్కపేట ఐకేపీ కేంద్రం బుక్‌కీపర్ జంగిటి శ్రీనివాస్, సంబంధిత వీఓఏ పి. పరశురాములను విధుల నుంచి తొలగించారు. ఐకేపీ సీసీ ఎస్. శ్రీదేవిని సస్పెండ్ చేశారు. రుద్రంగి డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు గడ్డం స్వామి, బద్దెనపల్లి పీఏసీఎస్ నిర్వాహకుడు గాజుల నవీన్‌లను కూడా ఉద్యోగాల నుంచి తొలగించారు. జిల్లా పౌర సరఫరాల శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న రాజశేఖర్, వేణులను విధుల నుంచి తొలగించారు. కోనరావుపేట మండల ఏపీఎం పి. రాజేశం, సిరిసిల్ల పీఏసీఎస్ కార్యదర్శి బి. నరేష్‌లపై సస్పెన్షన్ వేటు పడింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పర్యవేక్షణ లోపాలపై జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, మేనేజర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా సహకార అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆదిత్య లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చి నోటీసులు అందజేశారు. మానాల గ్రామానికి చెందిన గడ్డం స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డి నిర్వహిస్తున్న అగ్రోస్ రైతు సేవా కేంద్రం ఎరువులు, విత్తనాల లైసెన్సులను రద్దు చేశారు. వేములవాడలోని మల్లికార్జున రైస్‌మిల్ పారిశ్రామిక లైసెన్స్ రద్దు ప్రక్రియను ప్రారంభిస్తూ నోటీసులు జారీ చేశారు. రెవెన్యూ డివిజనల్ అధికారి నేతృత్వంలోని కమిటీ నివేదికను తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారులకు పంపించారు. ధాన్యం దారి మళ్లింపు వ్యవహారంపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సమగ్ర విచారణ నివేదిక అందిన వెంటనే మిగిలిన బాధ్యులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. దీంతో ధాన్యం అక్రమాలపై జిల్లా యంత్రాంగం రాజీ పడబోదనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి.

## భక్తులతో కిటకిటలాడిన భీమేశ్వరాలయం

### -కోడె మొక్కులు చెల్లించే భక్తులకు ఈవో రమాదేవి కీలక సూచనలు.

వేములవాడ, జూన్ 28 ట ప్రజా కలం ప్రతినిధిఊ : దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు కావడంతో తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తలనీలాలు సమర్పించడంతో పాటు కోడె మొక్కులు చెల్లించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య కల్యాణం, చండీ హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, కుంకుమ పూజలు తదితర సేవల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో రమాదేవి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్యూలైన్లలో ఉన్న భక్తులు, చిన్నారులు, వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కోడె మొక్కులు చెల్లించే భక్తులకు ఈవో కీలక సూచనలు చేశారు. కోడెలపై పసుపు, కుంకుమ చల్లవద్దని, వాటిలోని రసాయనాల ప్రభావంతో చర్మవ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. అలాగే దారాలతో కట్టిన పూలదండలను కోడెల మెడలో వేయకూడదని, వాటిని తినిపించవద్దని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేసి దర్శనం సాఫీగా సాగేలా చర్యలు చేపట్టారు.





## ముషీరాబాద్‌లో చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ

### పోలియో నిర్మూలనకు ప్రతి తల్లిదండ్రులు సహకరించాలి : డా. మనోజ్ రెడ్డి

ముషీరాబాద్, జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి)

ముషీరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (UPHC) ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. మనోజ్ రెడ్డి స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి కుటుంబం ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన ప్రశంసించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## సరికొత్త బంధాలకు బాటలు ఎల్లాపు వివాహ పరిచయ వేదిక

హైదరాబాద్:జూన్28:(ప్రజాకలం ప్రతినిధి)

హైదరాబాద్ వేదికగా ఎల్లాపు కమ్యూనిటీ జంటనగరాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వివాహ పరిచయ వేదిక అద్భుతమైన స్పందనతో అత్యంత వైభవంగా ముగిసింది.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి సుమారు 350 మందికి పైగా ఎల్లపు కుల బాంధవులు తరలివచ్చిన ఈ కార్యక్రమంలో,200 మందికి పైగా యువతీ యువకుల వివాహ వివరాలను నమోదు చేయడం విశేషం.కుల ఐక్యతను చాటడమే కాకుండా,యువతకు



మరియు వారి కుటుంబ సభ్యులకు మంచి సంబంధాలను ఎంచుకునేందుకు ఒక బలమైన వారధిగా నిలిచిన ఈ వేదికపై పలువురు ఆనందం వ్యక్తం చేస్తూ,సంఘం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం భవిష్యత్తులో సామాజిక బంధాలను మరింత బలోపేతం చేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమ విజయానికి తోడ్పడిన స్వచ్ఛంద సేవకులు,దాతలు, ముఖ్యంగా భోజన సదుపాయాలు కల్పించిన కొండు రామ్ ప్రసాద్ రావుతో పాటు సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ సంఘం అధ్యక్షులు రాచకొండ సత్యనారాయణ రావు,ఉపాధ్యక్షులు వీర్ల యాదేశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి బొంతల చంద్రశేఖర్ రావు,కోశాధికారి తేలు వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ కా ఖేల్ ఖతం, దుకాన్ బంద్-కేటీఆర్ జోష్యం

### మూడు ఫీట్లు సీఎం,ముప్పై ఫీట్ల మాటలని ఏద్దేవ

హైదరాబాద్,జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు (కేటీఆర్) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వికారాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కథ ముగిసిందని, ఆ పార్టీ ఖేల్ ఖతం.. దుకాన్ బంద్ కావడం ఖాయమని జోస్యం చెప్పారు. రైతులకు సకాలంలో యూరియా కూడా సరఫరా చేయలేని ఈ ప్రభుత్వం ఎందుకు అధికారంలో ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ తీరుపై కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పదునైన విమర్శలు గుప్పిస్తూ, మూడు ఫీట్లు ఉన్న ముఖ్యమంత్రి..ముప్పై ఫీట్ల మాటలు మాట్లాడు తున్నాడు అని ఎద్దేవా చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను నిలువునా వంచించిందని, వారు ప్రకటించిన 13 డిక్లరేషన్లు ఇప్పుడు ఏమయ్యాయో సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏనుముల కుటుంబం దోపిడీ సాగిస్తోందని, పేదల భూములను గుంజుకుంటోందని ఆరోపించారు.దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు పేరుతో 12 లక్షల చెట్లను నరికివేయాలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసినా, వాటిని ప్రజా సంక్షేమ పథకాల కోసమే వెచ్చించిన మొనగాడు కేసీఆర్ అని కొనియాడారు. వికారాబాద్ ప్రాంతానికి మెడికల్ కళాశాల, అధునాతన కలెక్టరేట్ భవనాన్ని మంజూరు చేసి అభివృద్ధి చేసింది కేసీఆరేనని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.



# 30 నుంచి ఏరోమార్ట్ హైదరాబాద్ 2026

### - 25 దేశాల నుంచి 400కుపైగా సంస్థల భాగస్వామ్యం
### - విమానయాన రంగంలో భారత్‌కు కొత్త అవకాశాలు

హైదరాబాద్, జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి)

విమానయాన, రక్షణ రంగాల్లో భారత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే 'ఏరోమార్ట్ హైదరాబాద్-2026' అంతర్జాతీయ సదస్సు జూన్ 30 నుంచి జూలై 2 వరకు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ (HICC)లో జరగనుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 25 దేశాల నుంచి 400కుపైగా ప్రముఖ కంపెనీలు, 1,200 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు.

విమానాలు, విమాన విడిభాగాల తయారీ సంస్థలు, సరఫరాదారులు ఒకే వేదికపై సమావేశమై వ్యాపార భాగస్వామ్యాలపై చర్చించనున్నారు. భారతీయ చిన్న, మధ్య తరహా సంస్థలకు అంతర్జాతీయ కంపెనీలతో నేరుగా వ్యాపార సంబంధాలు ఏర్పరుచుకునే అవకాశమిది.

'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంతో దేశీయ తయారీని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో పెరుగుతున్న పెట్టుబడులు భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా నిలబెడుతున్నాయి. దీంతో విదేశీ కంపెనీలు భారతీయ సరఫరాదారులపై ఆసక్తి చూపుతున్నాయి.

**హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు**

విమానయాన, రక్షణ రంగ తయారీలో హైదరాబాద్ కీలక కేంద్రంగా ఎదిగింది. రాష్ట్రంలో ఇప్పటికే 25కు పైగా ప్రధాన ఏరోస్పేస్, రక్షణ సంస్థలు, వెయ్యికి పైగా చిన్న, మధ్య తరహా సరఫరా సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. నాలుగు ప్రత్యేక ఏరోస్పేస్ పార్కులు, డీఆర్‌డీఓ ప్రయోగశాలలు, ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యాసంస్థల సహకారం ఈ రంగానికి బలాన్నిస్తోంది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలైన బోయింగ్, ఎయిర్‌బస్, లాక్‌హీడ్ మార్టిన్, జీఈ ఏరోస్పేస్, హానీవెల్ ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టి కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. దీంతో విమాన భాగాల తయారీ, నిర్వహణ (MRO), ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా మారింది.

సదస్సులో వ్యాపార సమావేశాలతో పాటు విమానయాన తయారీ భవిష్యత్తు, సరఫరా వ్యవస్థలు, కొనుగోలు విధానాలు, డిజిటల్ సాంకేతికతలపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమాన్ని అడ్వాన్స్‌డ్ బిజినెస్ ఈవెంట్స్ (ABE), బీసీఐ ఏరోస్పేస్ సంస్థలు తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ రైజింగ్, టీజీఐఐసీ సహకారంతో నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు, భారతీయ పరిశ్రమలకు అంతర్జాతీయ వ్యాపార అవకాశాలు మరింత విస్తరించనున్నాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### పాలేరు నియోజకవర్గం లో రూ. 350 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి.



పాలేరు జూన్ 28(ప్రజా కలం న్యూస్ )

అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గం లో ఆదివారం నేలకొండపల్లి మండలంలోని గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం నుండి గంద్రాయి వరకు రూ. 3 కోట్ల10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు, సుమారు రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నూతన చేప్టనున్న కొరట్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాజారాంపేటలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించడంతో పాటు, మౌళిక వసతుల కల్పన కు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు నచ్చి, మెచ్చి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభ్యున్నతే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి సంక్షేమ పథకం నేరుగా పేద ప్రజల గుమ్మం చేరేలా పారదర్శకంగా అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు సుమారు రూ. 63 వేల కోట్ల మేర వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం పెట్రోల్ బంకుల కేటాయింపుతో పాటు, నేలకొండపల్లి మండలంలోని మహిళా సంఘాలకు త్వరలోనే ఒక రైస్ మిల్లును మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో తొలిసారిగా డ్వాక్రా మహిళలకు రైస్ మిల్లును అందించిన ప్రభుత్వం ఇదేనని పేర్కొంటూ, భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నాణ్యమైన సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలను అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే మొదటి విడత ఇళ్లను మంజూరు చేశామని, రెండో విడత కొనసాగుతోందని, అనంతరం మూడవ, నాలుగో విడతలకూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కేవలం మంజూరు పత్రాలు ఇవ్వడమే కాకుండా, ఇంటి నిర్మాణం ఏ దశలో ఉంటే ఆ దశకు అనుగుణంగా ప్రతి సోమవారం నిధులను ఎలాంటి లంచాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని, గతంలో ప్రజలు సరైన తీర్పు ఇచ్చినట్లే భవిష్యత్తులో కూడా అభివృద్ధి, సంక్షేమాన్ని బలపరిచే ప్రభుత్వానికే ప్రజలు మద్దతు ఇస్తారనే పూర్తి విశ్వాసం తమకు ఉందని అన్నారు.

ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని ప్రాధాన్యతగా తీసుకుని దశలవారీగా పూర్తి చేస్తామని, గ్రామీణాభివృద్ధే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పునాది అని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, అశ్వారావుపేట, పినపాక, భద్రాచలం ఎమ్మెల్యే లు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆస్థిత్వం పై బీఆర్ఎస్ లో ఉన్న గుంటనక్క కుట్ర

### - ఇడుపు కాయితం అంటే పవన్ కళ్యాణ్ చెబుతారు -టీఆర్ఎస్ చీఫ్ కవిత

హైదరాబాద్,జూన్ 28 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడి ప్రజలను, భాషను అవహేళన చేసిన శక్తులకు బీఆర్ఎస్ పార్టీలోని ఒక గుంటనక్క పాలు పోసి పెంచుతోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం ఉప్పల్ పిస్తా హౌస్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన కార్పొరేట్ శక్తులతో సదరు నేతకు ఉన్న పాల వ్యాపార సంబంధాల వల్లే, ప్రస్తుతం తెలంగాణ అస్తిత్వంపై దాడులు జరుగుతున్నా బీఆర్ఎస్ పెదవి విప్పడం లేదని ఆరోపించారు. నారాయణ, చైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నది ఆ గుంటనక్కేనని, అందుకే ఆ పార్టీకి తెలంగాణతో పేగు బంధం తెగిపోయిందని విమర్శించారు. తెలంగాణపై ఇంతలా దాడి జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉండటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యమంతో సంబంధం లేకపోవడమే కారణమని, అటు బీజేపీ కూడా ఇక్కడి సమస్యలను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కేవలం తెలంగాణ రక్షణ సేన మాత్రమే ఈ ప్రాంత హక్కుల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ప్రభుత్వ డెయిరీ సంస్థల నుంచే పాలు సరఫరా అయ్యేలా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని, ఆయా సంస్థల్లో ధోబీలు, హెయిర్ కటింగ్, ఫర్నీచర్ సరఫరా, బోధన, ఇతర సిబ్బంది నియామకాల్లో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.





**ఇడుపు కాగితం అంటే పవన్ కళ్యాణ్ కు ఎరుక**

ఇటీవల ఇడుపు కాగితం అనే సినిమా టైటిల్ నెపంతో తెలంగాణ భాష, యాసలపై జరుగుతున్న ట్రోలింగ్‌ను కవిత తీవ్రంగా ఖండించారు.ఇడుపు కాగితం అంటే అర్థం ఏమిటో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను అడిగితే బాగా చెబుతారని చురకలంటించారు. మన భాషను అవహేళన చేసినందుకే నాడు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేస్తూ, మళ్లీ అలాంటి కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎవరి భాషను వారు గౌరవించుకుంటూ సహజీవనం సాగించాలని సూచించారు.ఇదే క్రమంలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇస్తామన్న 250 గజాల స్థలం కోసం జులై 2న ఉప్పల్ భగాయత్‌లో పెద్ద ఎత్తున భూపోరాటానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు.అక్కడ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని,ఈ పోరాటంలో ఉద్యమకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఉద్యమ కారుల పై లాఠీలు,రబ్బరు తూటాలు ప్రయోగించాలంటే ముందు తనను దాటుకుని వెళ్లాలని, విద్యార్థులు, మహిళలు, ఉద్యమకారుల హక్కుల కోసం తమ సేన ఎల్లప్పుడూ ముందుంటుందని కవిత స్పష్టం చేశారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



## ఆత్మీయంగా సాగిన 1994-95 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 25 (ప్రజాకలం) :పట్టణంలోని లిమ్రా గార్డెన్స్‌లో 1994-95 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దశాబ్దాల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా గడిపారు. కార్యక్రమంలో భాగంగా ఒకరినొకరు పలకరించుకుంటూ తమ ప్రస్తుత వృత్తులు, కుటుంబ విషయాలను పంచుకున్నారు. విద్యార్థి దశలో జరిగిన మధుర సంఘటనలు, స్నేహితులతో గడిపిన రోజులు, పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గురువులు ఆనందరావు, వెంకటేశ్వర్లు, రాములు, భూమయ్య, అశోక్ మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ తమను మరింత ఉత్తేజపరుస్తున్నారని, పూర్వ విద్యార్థులందరూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుంటూ,స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ ఎల్లప్పుడూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు సత్యనారాయణ, సురేందర్, షేక్ సాజిద్ పాషా, షేర్ ఖాన్, సదుల్లా, జావిద్, నరేందర్, శ్రీనివాస్, మధు ఆశాలు రామకృష్ణ కొమిరెడ్డి శీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదశవత్తు నీటి కాలువలో జారి పడి వ్యక్తి మృతి

గొల్లపల్లి జూన్ 28 ప్రజాకలం ప్రతినిధి



గొల్లపల్లి మండలం వేణుగుమట్ల గ్రామంలో యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన దూడ నర్సయ్య అలియాస్ బుల్లయ్య55 అనే వ్యక్తి ఈ నెల 23 నా బ్యాండ్ వాయించేందుకు వేణుగుమట్ల గ్రామానికి వెళ్లి పని ముగించుకుని అదే రోజు సాయంత్రం 7 గంటల సమయంలో తన స్వగ్రామమైన యశ్వంతరావుపేటకు తిరిగి వెళ్తుండగా వెనుగుమట్ల గ్రామ శివారులో రోడ్డు ప్రక్కన కాలువలో ప్రమాదవశాత్తు జారి పడిపోవడంతో మృతి చెందగా ఈ ఘటనపై మృతుని భార్య దూడ ఎల్లవ్వ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు

## ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి

### -బీఆర్ఎస్ ఏజెంట్లకు దాసరి మనోహర్ రెడ్డి దిశానిర్దేశం

పెద్దపల్లి,జూన్ 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ బూత్ స్థాయి ఏజెంట్లకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియపై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం అవగాహన కల్పించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన పెంచుకొని,ఓటర్ల నమోదు,మార్పులు, చేర్పుల ప్రక్రియలో పారదర్శకతతో వ్యవహరిస్తూ ప్రజలకు పూర్తిస్థాయిలో సహకరించాలని బూత్ స్థాయి ఏజెంట్లకు లకు దిశానిర్దేశం చేశారు.అనంతరం బిఎల్ఏ లకు పార్టీ పరమైన గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన ఆయన,పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ,ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్,మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి,కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్,మండల అధ్యక్షులు మార్క లక్ష్మణ్,ఐరెడ్డి వెంకటరెడ్డి,రామ్ రెడ్డి, నాయకులు బాయిని రాజమల్లు,దేవయ్య, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి,సర్పంచులు కుమారి,మచ్చ యాదగిరి అరుణ,పటాకుల అనుష అనీల్,బిఎల్ఏ లు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం

ఎండపల్లి, జూన్ 28 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామం లో ఆదివారం రోజున గ్రామ సర్పంచ్ పోలియో చుక్కల దినోత్సవం సందర్భంగా పోలియో చుక్కలు రాజక్కపల్లి గ్రామం లో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం నిర్మల, ఆశా వర్కర్ కళ్యాణి, అంగన్‌వాడీ టీచర్ దోరిశెట్టి తిరుమల, పాల్గొన్నారు.

# ఘోర అగ్ని ప్రమాదం లక్ష్మీ మెస్ దగ్ధం



పెద్దపల్లి,జూన్ 28 (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నారాయణస్వామి నగర్‌లో ఆదివారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.స్థానికంగా ప్రాచుర్యం పొందిన లక్ష్మీ మెస్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగి,హోటల్ పూర్తిగా అగ్నికి ఆహుతైంది.ఆదివారం కావడంతో మెస్ యజమానులు హోటల్‌కు సెలవు ప్రకటించి మూసివేశారు.సాయంత్రం నాలుగున్నర సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ మంటల ధాటికి హోటల్ ముందు ఉన్న కట్టెల పందిరి,రేకుల షెడ్డు పూర్తిగా కాలిపోయాయి.ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.లోపల గ్యాస్ సిలిండర్లు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయని,భారీ శబ్దాలతో హోటల్‌లోని సామగ్రి అంతా కాలిపోయిందని నిర్వాహకులు తెలిపారు.హోటల్ యజమాని పరమేశ్వర్ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగిందని పేర్కొన్నారు.సుమారు రెండు నుండి మూడు లక్షల రూపాయల వరకు నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ల్మంటలు పక్కనే ఉన్న ఇళ్లకు వ్యాపించకుండా అప్రమత్తమై,సుదీర్ఘ శ్రమ తర్వాత మంటలను అదుపులోకి తెచ్చారు.చుట్టుపక్కల ఇళ్లు దూరంగా ఉండటంతో ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు తెలిపారు.

# బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా కదలాలి

### -బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష -నేడు బీసీల ఆత్మీయ సమావేశం ముఖ్య అతిథిగా హాజరుకానున్న జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



పెద్దపల్లి,జూన్ 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

దేశ, రాష్ట్ర రాజకీయాల్లో వెనుకబడిన తరగతుల హక్కుల సాధన, భవిష్యత్ కార్యాచరణే ధ్యేయంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీసీల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష వెల్లడించారు.జూన్ 29న ఉదయం 11గంటలకు స్థానిక ఆర్యవైశ్య భవనంలో జరిగే ఈ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆమె తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆమె ఈ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ సమాజంలో,దేశ జనాభాలో 65 శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రాజకీయ పార్టీల్లోనూ తగిన ప్రాధాన్యత దక్కడం లేదని,నిరంతరం చిన్నచూపుకే గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలంతా రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి తమ సామాజిక, రాజకీయ సత్తాను చాటాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. చదువుకున్న బీసీ యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలన్నారు.రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలు కావాలన్నా ఐక్య పోరాటాలే శరణ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రక్షణగా ఉన్న చట్టాల తరహాలో బీసీల రక్షణకు ఎలాంటి నిర్దిష్ట చట్టాలు లేకపోవడం వల్లే అగ్రవర్ణాల దాడులు,అగాయిత్యాలు విపరీతంగా పెరుగుతున్నాయని శ్రీమతి ఉష ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల నాగర్ కర్నూల్, నల్గొండ జిల్లాల్లో బీసీలపై జరిగిన అమానవీయ ఘటనలే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు.

ఈ రకమైన అణచివేతను అడ్డుకోవడానికి, హక్కుల సాధనకు పెద్దపల్లి వేదికగా జరిగే ఈ సమావేశం ఒక దిక్సూచిగా మారుతుందన్నారు.బీసీల ఐక్యత,సంస్థాగత బలోపేతం, ప్రాంతీయ సమస్యల పరిష్కారమే అజెండాగా సాగే ఈ ఆత్మీయ సమావేశానికి జిల్లాలోని బీసీ సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు, మేధావులు,యువతీ యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.స్థానిక సమస్యలను జాతీయ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్,ముఖ్య నాయకులు బిక్షపతి,కె.రమేష్,కలవేణి రవి,ఆసరి రాజయ్య,అబ్దుల్ మాలిక్,శ్రావణ్, అజీమ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక




గొల్లపల్లి జూన్ 28 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండలంలోని గౌతమ్ విద్యా మందిర్ పాఠశాలలో 1998--99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 27 సంవత్సరాల అనంతరం ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులంతా ఒకే వేదికపై కలిసి తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు. ఉపాధ్యాయులతో గడిపిన అనుభవాలు, తరగతి గదిలోని సరదా సంఘటనలు, స్నేహబంధాలను ఆనాటి జ్ఞాపకాలను తోటి మిత్రులతో పంచుకున్నారు.వివిధ రంగాల్లో స్థిరపడిన వారు ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో భావోద్వేగానికి లోనయ్యారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్నేహబంధం చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ కలయిక అందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని మిగిల్చింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర మల్లేశం, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాస్ నాయుడు, లక్ష్మణస్వామి, భీమయ్య, బద్దం శ్రీనివాస్ రెడ్డి, నరసింహస్వామి, హేమా, రాధాకృష్ణమూర్తి,తాడూరి శ్రీనివాసచారి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్లలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం ఐదేళ్లలోపు పిల్లలందరికీ చుక్కల మందు పంపిణీ

మేట్ పల్లి రూరల్ , జూన్ 28:(ప్రజా కలం):,

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో విడత కార్యక్రమంలో భాగంగా ఆదివారం వెల్లుల్ల గ్రామంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. గ్రామంలోని ఇప్పుడే పుట్టిన పసిబిడ్డల నుండి ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరికీ ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలను వేశారు. భారతదేశం ఇప్పటికే పోలియో రహిత దేశంగా విజయం సాధించినప్పటికీ, ప్రపంచంలోని కొన్ని దేశాల్లో ఇంకా ఈ మహమ్మారి ఉనికిలోనే ఉందని అధికారులు ఈ సందర్భంగా గుర్తుచేశారు. పొరుగు దేశాల నుండి ఇది మళ్లీ వ్యాపించే ప్రమాదం ఉన్నందున, తల్లిదండ్రులు తమ పిల్లల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ప్రభుత్వం నిర్వహించే ప్రతి



విడతలోనూ తప్పనిసరిగా పోలియో మోతాదులను ఇప్పించి పిల్లలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నారాయణ, వార్డు మెంబర్లు, ఏఎన్ఎంలు సువర్ణ, ప్రమీల,ఆశా వర్కర్లు లత, సుమిత్ర, స్వప్న, వసంత, వినయ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

### -చిన్నారులకు పోలియో చుక్కలు వేయించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు

పెద్దపల్లి,జూన్ 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రతి చుక్క..ప్రతి చిన్నారికి రక్షణ అనే నినాదంతో పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది.ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు,ప్రభుత్వ విప్



చింతకుంట విజయరమణ రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవజాత శిశువుల నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల ప్రాథమిక బాధ్యతని స్పష్టం చేశారు.పోలియో లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,చిన్నారుల ఆరోగ్యం మనందరి బాధ్యత,కావున ఏ చిన్నారి కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరంగా ఉండకూడదని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోందని ఎమ్మెల్యే కొనియాడారు.పేదలకు మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి అని చెబుతూ,త్వరలోనే 50 పడకల ఈ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరించి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వం అందుబాటులో ఉంచిన వైద్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్,ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్,స్థానిక కౌన్సిలర్ కొట్టే స్వరూప,ఇతర ప్రజాప్రతినిధులు,వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లీకేజీతో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

గొల్లపల్లి జూన్ 28 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి,గోవిందుపల్లి గ్రామాల మధ్యలో రోడ్డు ప్రక్కన ఉన్న మిషన్



భగీరథ పైప్ లైన్ లీకేజీ అవడంతో నీరు వృథాగా పోతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో కూడా పలుమార్లు పైప్ లైన్ లీకేజ్ కాగా అధికారులు తూతూ మంత్రంగా మరమత్తులు చేసి వదిలేశారు. నీరు వృథాగా పోతున్న అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడటం లేదని అధికారులు తక్షణమే స్పందించి వృధాగా పోతున్న నీటిని అరికట్టాలని స్థానికులు కోరారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

పెద్దపల్లి,జూన్ 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి పట్టణంలోని రాజీవ్ రహదారిపై ఆదివారం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.లారీ టిప్పర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో,ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు



కోల్పోయారు. పోలీసులు మరియు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం..పెద్దపల్లి పట్టణంలోని కొంతం వాడకు చెందిన వరాల కొమురయ్య (52) తన ద్విచక్ర వాహనంపై ప్రగతి నగర్ నుండి బస్టాండ్ వైపు వెళ్తున్నారు.అదే సమయంలో కరీంనగర్ నుండి గోదావరిఖని వైపు వెళ్తున్న లారీ టిప్పర్ వాహనం,అయ్యప్ప దేవాలయం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కొమురయ్య ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాద తీవ్రతకు కొమురయ్య తలకు బలమైన గాయాలవ్వడంతో,ఆయన అక్కడికక్కడే తుదిశ్వాస విడిచారు.సమాచారం అందుకున్న వెంటనే పెద్దపల్లి పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని,పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి విచారిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎండపల్లి మండలంలో 98.1 శాతం పిల్లలకు పోలియో చుక్కలు

### -వెల్గటూర్ మండలంలో 97.12% పిల్లలకు పోలియో చుక్కలు

ఎండపల్లి, జూన్ 28 : ( ప్రజా కలం ప్రతినిధి )



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లో తేదీ 28.06.2026 ఆదివారం రోజున పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎండపల్లి మండలం లో 0-5 సంవత్సరాలు గల పిల్లలు 2451 గాను 2404 పిల్లలకు (98.1%) పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే వెల్గటూర్ మండలం లో 2647 గాను 2571 పిల్లలకి (97.12%) పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. నేడు సోమవారం, మంగళ వారం హౌస్ టు హౌస్ సర్వే తో పాటు పోలియో చుక్కలు కూడావేయడం జరుగు తుంది. కావున ఎవరైనా ఇతర కారణాల తో పోలియో చుక్కలు ఇంకా వేసుకొని పిల్లలు ఉంటే ఈ రెండు రోజుల్లో కూడా పోలియో చుక్కలు వేసుకుని. ఈ కార్యక్రమాన్ని మరింత దిగ్విజయంగా పూర్తి చేయాలని ఎండపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ పి లవ కుమార్ తెలిపారు.